

సోమశిలలో 20.953 టీఎంసీల నీటి నిల్వ



అనంతసాగరం, ఫిబ్రవరి 16: సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా, శుక్రవారం నాటికి జలాశయంలో 20.953 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 2,500, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువకు 400 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నామని వారు తెలిపారు.

వైభవంగా రథసప్తమి

- వైష్ణవ ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- వేలాదిమంది సముద్రస్నానానికి...
- శ్రీవార్లకు సప్తవాహన సేవలు

నెల్లూరు (సాంస్కృతికం) ఫిబ్రవరి 16 : జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో శుక్రవారం రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు సముద్ర స్నానాలకు భారీగా తరలి వెళ్లారు. మైపాడు, కోడూరుపాడు, కంటేపల్లి, ఇస్కపల్లి, రామతీర్థం, తదితర ప్రాంతాల్లోని సముద్ర తీరంలో పెద్ద సంఖ్యలో భక్తులు సముద్ర స్నానాలు చేసి, సూర్య నమస్కారాలు చేశారు. నెల్లూరు తల్పగిరి రంగనాథస్వామి, పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో తిరుమల తరహాలో సప్తవాహన సేవలు జరిగాయి. అలాగే వేదగిరి లక్ష్మీనరసింహస్వామికి సూర్యప్రభ వాహనంపై గిరిప్రదక్షిణ జరిగింది. కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామివారికి ఉదయం సూర్యప్రభ, సాయంత్రం చంద్రప్రభ వాహనసేవలు జరిగాయి. అలాగే అన్ని మండలాల్లోని వైష్ణవ ఆలయాల్లో ఉదయం రథసప్తమి పూజలు, సూర్యప్రభ వాహన సేవలు జరిగాయి. భక్తులతో ఆలయాలన్ని కిటకిటలాడాయి.

రాపూరు(డక్కిలి) : పెంచలకోనలోని నృసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం నాలుగు గంటలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం 6 గంటలకు సూర్యప్రభ సేవ, 8 గంటలకు శేషవాహన సేవ, 10కి సింహవాహన సేవ, 12కి బంగారు గరుడసేవ, రెండుకి చక్రస్నానం, నాలుగుకు హనుమంతసేవ, సాయంత్రం ఆరుకి చంద్ర ప్రభ వాహన సేవలు జరిగాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఉప కమిషనర్ కేవీ సాగర్ బాబు ఏర్పాట్లును పర్యవేక్షించారు.

బుచ్చిరెడ్డిపాళెం : రథసప్తమి సందర్భంగా శుక్రవారం భక్తులు శిరసున, భుజాలపైన జిల్లేడు ఆకులు ఉంచుకుని పెన్నాలో స్నానాలు చేశారు. అనంతరం జొన్నవాడ ఆలయంలో కామాక్షితాయిని దర్శించుకున్నారు.



రథసప్తమి సందర్భంగా సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న నెల్లూరు రంగనాయకుల స్వామి



కావలిలో గరుడ వాహనసేవ అందుకుంటున్న శ్రీవారు





కొండబిట్రగుంటలో సూర్యప్రభ వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి



రంగడి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

రంగనాథుడికి నిర్వహించిన చక్రస్నానం



పెంచలకోనలో చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న నృసింహుడు

● ప్రసన్నుడి ఆలయంలో..

బిట్రగుంట : బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణాచార్యులు, లక్ష్మీనరసింహాచార్యులు, కళ్యాణాచార్యులు ఉదయం శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో సూర్యప్రభ వాహనంపై ఉత్తర ముఖంగా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి స్వామివారికి చంద్రప్రభ వాహన ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమాలను ఆలయ ఈవో రాధాకృష్ణ, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

అలా ఎలా కుదురుతుందబ్బా ?

● ఒంగోలులో ఉద్యోగం.. నెల్లూరులో ఎన్నికల విధులు

నెల్లూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులన్నీ జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది ద్వారా మాత్రమే జరగాలి. అయితే ఈ సారి పక్క జిల్లా అధికారులకు జిల్లాలో ఎన్నికల విధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఆర్అండ్‌బీ సర్కిల్ కార్యాలయంలో టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎస్ దామోదర్‌రావు ఏడాదన్నర క్రితం ఒంగోలుకు బదిలీ అయ్యారు. అయితే ఆ అధికారిని ఇప్పుడు నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించి ఫ్లైయింగ్ స్క్వాడ్‌గా నియమిస్తూ నగర రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ కలెక్టర్ ఎం హరినారాయణన్‌కు పంపిన రిపోర్ట్ ఒకటి వెలుగుచూసింది. ఈ విషయాన్ని సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జిల్లాలో ఎన్నికల విధులు అప్పగించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. మరి దామోదరరావును ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆఫీసర్‌గా ఎలా నియమించారో ? సంబంధిత అధికారులే సమాధానం చెప్పాలి.

మిన్నంటిన నిరసన గళం

- మద్దతు ధర చట్టం తీసుకురావాలంటూ ప్రదర్శన
- కార్మికులకు నెలకు రూ.26 వేతనం ఇవ్వాలని డిమాండ్
- ప్రశాంతంగా గ్రామీణ, పారిశ్రామిక సమ్మె



ఉదయగిరిలో ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

నెల్లూరు (వైద్యం) ఫిబ్రవరి 16 : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ దేశ వ్యాప్త గ్రామీణ, పారిశ్రామిక బంద్‌లో భాగంగా శుక్రవారం నెల్లూరు నగరంలో నిరసన ప్రదర్శన జరిగింది. కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి ప్రదర్శనలో పాల్గొన్నారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్‌లోని స్వతంత్ర పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమై అంబేడ్కర్ విగ్రహం మీదుగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం అక్కడ జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడారు. రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుంటే, కేంద్రం మొండివైఖరి అవలంభిస్తున్నదని విమర్శించారు. ఇందుకు నిరసనగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతాంగం, పట్టణాల్లోని కార్మికులు ఈ ఆందోళనలో పాల్గొన్నారని తెలిపారు. 23 పంటలకు కాకుండా అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోదీ హయాంలో రూ. 12 లక్షల కోట్లు రుణాల మాఫీ జరిగి, ఎంతోమంది ప్రపంచ కుబేరుల జాబితాలో చేరారని తెలిపారు. ఈ క్రమంలోనే గిట్టుబాటు ధర లభించని రైతులు తీసుకున్న రుణాలు చెల్లించలేక 1.60 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ పరిశ్రమల్లో తయారయ్యే వస్తువులకు ఎమ్మార్పీ ఉండగా రైతులు పండించిన ధాన్యానికి ఎందుకు ఎమ్మార్పీ లేదని ప్రశ్నించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్ మాట్లాడుతూ 150 మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను హడావిడిగా సస్పెండ్ చేయడం, రూ. 60 లక్షల కోట్ల రవాణా రంగాన్ని కార్పొరేట్ చేతిలో పెట్టేందుకేనన్న అనుమానం కలుగుతున్నదని దుయ్యబట్టారు. పారిశ్రామిక రంగ కార్మికులకు నెలకు రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌలు రైతు పంటలకు రుణాలతో పాటు భూయజమానితో సంబంధం లేకుండా పంటలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర నాయకులు కిశోర్ బాబు, జిల్లా అధ్యక్షుడు సాగర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్‌కిషోర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లయ్య, జొన్నలగడ్డ వెంకటరాజు, షాన్‌వాజ్ తదితరులు పాల్గొన్నారు.



కావలిలో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు



నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆందోళన చేస్తున్నవామపక్ష, ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు



సైదాపురం : బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

బర్డ్ ఫ్లూతో అప్రమత్తం

- జిల్లాలో 37 రాపిడ్ రెస్పాన్స్ టీముల ఏర్పాటు
- కిలోమీటరు ప్రాంతం ఇన్ఫెక్టెడ్ జోన్
- 10 కి.మీ ప్రాంతం సర్వేలెన్స్ ఏరియా
- అనుమానం వస్తే 1962 టోల్ ఫ్రీకి కాల్ చేయండి
- ముందే హెచ్చరించిన 'ఆంధ్రజ్యోతి'

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 16: ఊహించిందే నిజమైంది... జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలమంటూ అధికారులను ఆంధ్రజ్యోతి ముందే హెచ్చరించింది. అప్రమత్తమైన అధికారులు మృతిచెందిన కోళ్ల కళేబరాల నుంచి నమూనాలను సేకరించి, ల్యాబ్‌లో పరిశీలించగా బర్డ్‌ఫ్లూగా నిర్ధారణ అయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ ప్రబలిన గ్రామాలకు కిలోమీటరు ప్రాంతం మొత్తాన్ని ఇన్ఫెక్టెడ్ జోన్‌గా ప్రకటించింది. పోలీసు, రెవెన్యూ, అటవీ, పశుసంవర్థక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి 37 రాపిడ్ రెస్పాన్స్ టీములను ఏర్పాటు చేశారు. వ్యాధి నివారణ చర్యల్లో ఈ టీములు నిమగ్నమయ్యాయి. పొదలకూరు మండలం చాటగొట్ల, కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామాలకు 10 కి.మీ ప్రాంతాన్ని సర్వేలెన్స్ ప్రాంతంగా ప్రకటించి కోళ్ళ, కోళ్ల ఉత్పత్తుల రాకపోకలను కట్టడి చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఆయా ప్రాంతాల్లో ఎలాంటి కోళ్ల మరణాలు నమోదు కాలేదని ప్రభుత్వం ప్రకటించింది. ఓ పశువైద్య నిపుణుడు, ఇద్దరు పశుసం వర్థక సహాయకులు, ఇద్దరు వైద్యశాల అటెండర్‌లతో ర్యాపిడ్ రెస్పాన్స్ టీములను ఏర్పాటు చేశామని పశుసంవర్థకశాఖ కమిషనర్ పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ పూర్తిగా అదుపులో ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అనుమానం కలిగితే 1962 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించాలని ఆయన తెలిపారు.



10వతేదీ ప్రచురితమైన కథనం

చాటగొట్లలో శానిటేషన్

● జిల్లా అధికారుల పర్యటన

పొదలకూరు, ఫిబ్రవరి 16: మండలంలోని చాటగొట్ల గ్రామంలోని కోళ్లఫారం వద్ద శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సుస్మితారెడ్డి, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి, ఏడీ అరుణ, డాక్టర్లు శిరీష, రాధిక, మురళీకృష్ణారెడ్డి, సీఐ రాంబాబు కలిసి శానిటేషన్ చేయించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు, పౌల్ట్రీ రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు కోళ్లు మరణించిన ప్రాంతానికి 10 కిలోమీటర్ల పరిధిలో మూడు రోజులపాటు చికెన్ షాపులను మూసివేయాలని తెలిపారు. కిలోమీటరు పరిధిలో మూడు నెలల వరకు చికెన్ షాపులను తెరవకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆయా ప్రాంతాల నుంచి 15రోజుల వరకు కోళ్లు బయట ప్రాంతాలకు డెలివరీ చేయకుండా, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి కోళ్లను తీసుకురాకుండా చేయాలన్నారు. వ్యాధితో మరణించిన కోళ్లను భూమిలో పాతిపెట్టాలని తెలిపారు. అనంతరం ఆమె పట్టణంలోని చికెన్ దుకాణాలను మూయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెటర్నరీ అధికారులు, పోలీసులు, కోళ్లఫారాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.



పొదలకూరు మండలం చాటగొట్ల కోళ్లఫారం సమీపంలో డీపీవో, వెటర్నరీ అధికారులు

కోవూరులో చికెన్ అమ్మకాల నిషేధం : జడ్పీ సీఈవో



కోవూరు మండలం గుమ్మళ్ళ దిబ్బ కాలనీలో పర్యటిస్తున్న పశుసంవర్థక శాఖ సిబ్బంది

కోవూరు, ఫిబ్రవరి 16: కోవూరు పంచాయతీ పరిసర ప్రాంతాల్లో పది రోజులపాటు కోడిమాంసం అమ్మకాల్ని నిషేధించినట్లు జడ్పీ సీఈవో కన్నమనాయుడు తెలిపారు. కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకిన గుమ్మళ్ళదిబ్బ కాలనీని శుక్రవారం పంచాయతీరాజ్, పశుసంవర్థక, రెవెన్యూశాఖాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కోవూరు మజరా గుమ్మళ్లదిబ్బ కాలనీకి 10 కి.మీ మేర మూడు రోజులు కోడిమాంసం అమ్మకాల్ని నిషేధించినట్లు చెప్పారు. నిబంధనల్ని అతిక్రమించి కోడిమాంసం విక్రయాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బర్డ్‌ఫ్లూతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే ఆర్‌బీకేలో ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం అధికారులు గుమ్మళ్ళదిబ్బ కాలనీలోని ఇంటింటికీ తిరిగి విచారణ చేపట్టారు. ఎవరింట్లో ఎన్ని కోళ్ళున్నాయో గుర్తించారు. ఎన్ని కోళ్లు మృతి చెందాయో తెలుసుకున్నారు. దీంతో పలువురు తాము పెంచుకుంటున్న కోడిపుంజుల్ని పొలాల్లోకి తీసుకువెళ్లారు. కోళ్ల పెంపకందారులు తమ కోళ్లను పలుచోట్ల దాచేశారు. పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన కాలనీలోని వ్యర్థాల్ని తొలగించారు.

డిమాండ్లు నెరవేర్చండి

● కొనసాగుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ నిరసన



నిరసన తెలియచేస్తున్న ఉపాధ్యాయులు

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 16: తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టిన నిరసన కొనసాగుతోంది. జిల్లాలో మూడో రోజు శుక్రవారం కూడా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మెడికల్ రీయింబర్స్‌మెంటు బకాయిలు చెల్లించాలని, 2004 సెప్టెంబరు 1వ తేదీకి ముందు నోటిఫై అయిన తరువాత నియామకపు ఉత్తర్వులు పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీలో మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల డబ్బు చెల్లించాలని, పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలు, క్లెయిములు చెల్లించాలని, సీపీఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏలను 90 శాతం నగదు రూపంలో చెల్లించాలని, 11వ పీఆర్సీలో చెల్లించాల్సిన సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంటు చెల్లించాలని కోరారు.

ఎస్టీయూ నిరసన

నెల్లూరు (విద్య): పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బకాయిలన్నీ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎస్టీయూ నేతలు నగరంలోని వెంకటేశ్వరపురం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ రాజమనోహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలు, సరెండర్ లీవు ఎన్‌క్యాష్‌మెంట్, డీఏ చెల్లించాలన్నారు. 12వ పీఆర్‌సీకి సంబంధించిన ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనరాజు, ఖాజా రహంతుల్లా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఆందోళన

నెల్లూరు (వైద్యం) : వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి(ఏపీజేఏసీ) నిరసన కార్యక్రమం చేపట్టింది. ఆ జేఏసీ నగర చైర్మన్ చిలకా రామకృష్ణారెడ్డి, కన్వీనర్ డేగల మార్కండేయులు ఆధ్వర్యంలో ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. జేఏసీ జిల్లా చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు మాట్లాడుతూ 12వ పీఆర్సీలో మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీజేఏసీ కన్వీనర్ నాయుడు వెంకటస్వామి, ఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు అంజనేయవర్మ, జిల్లా కోశాధికారి బండిరుపల్లి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, నల్లగొండ మధు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరుకు చేరిన ఆంధ్ర రాష్ట్ర సమితి యాత్ర



గాంధీజీ విగ్రహం వద్ద మాట్లాడుతున్న జైకోటేశ్వరరావు

నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 16 : ఆంధ్ర రాష్ట్ర సమితి రాజకీయ పార్టీ యాత్ర శుక్రవారం సాయంత్రం నెల్లూరుకు చేరుకుంది. పార్టీ వ్యవస్థాపకుడు జైకోటేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిది అంశాలతో కూడి న పార్టీ మేనిఫెస్టోని వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం తిరుపతి జిల్లావైపు ఆ యాత్ర సాగింది. నెల్లూరుకు వచ్చిన యాత్రలో ఆంధ్రరాష్ట్ర సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


తప్పుల తడకగా తుది ఓటర్ల జాబితా

● మొక్కుబడిగా డోర్ టూ డోర్ సర్వే

కావలి ఫిబ్రవరి 16: బీఎల్వోలు డోర్ టూ డోర్ సర్వే చేసినా... వారం వారం మీటింగ్‌లు పెట్టినా కావలి నియోజకవర్గంలో ఓటర్ల జాబితా తప్పులు తడకలుగా ఉంది. వైసీపీ నాయకుల కనుసన్నల్లో మొక్కుబడిగా సర్వే చేశారనే ఆరోపణలు ఉన్నాయి. డోర్‌టూ డోర్ తిరిగితే పల్లెల్లో కూడా మృతుల ఓట్లు ఉలా ఉన్నాయని, బీఎల్వోలుపై ఎన్నికల అధికారు పర్యవేక్షణ ఏమైందన్న విమర్శలు వ్యక్తమవుతోన్నాయి.

● కావలి టౌన్‌లో...

ఓటర్ల జాబితాలో దొర్లిన అనేక తప్పులు సరిదిద్దుకునేందుకు ఎన్నికల కమిషన్ సమయం ఇచ్చినప్పటికీ దిద్దుబాట్లు మాత్రం జరగలేదు. ఇప్పటికీ ఓటర్ల జాబితాలో వందల సంఖ్యలో మృతుల ఓట్లు, డబుల్ ఎంట్రీలు, అర్హుల ఓట్లు గల్లంతు తదితర తప్పులు ఉన్నాయి. 131వ బూత్‌లో ఓటు హక్కు ఉన్న సీరియల్ నెంబర్ 825లో కావేటి కోటేశ్వరరావు, 898లో కామిశెట్టి మాలకొండల రావులు మృతి చెందారు. 37వ బూత్‌లో సీరియల్ నెంబర్లు 179, 311, 320, 654, 703, 705, 755,864, 1126లో ఉన్న ఓటర్లూ మృతి చెందారు. 113వ బూత్‌లో ఒకే వ్యక్తికి సీరియల్ నెంబర్ 490, 492 రెండు చోట్ల డబుల్ ఎంట్రీ ఉంది. మరో వ్యక్తికి సీరియల్ నెంబర్‌లో 494, 118లో రెండు చోట్ల డబుల్ ఎంట్రీ ఉంది. 578, 579లో ఒక్కరే ఉన్నారు. ఇటువంటి తప్పులు కో కొల్లలుగా ఉన్నాయి.



అల్లూరు ఓటరు జాబితాలో మృతి చెందిన మావులూరు చిన్నయ్య



చలంచర్లలో డబుల్ ఎంట్రీలున్న ఓట్లు

● కావలి రూరల్ మండలం చలంచర్లలో...


కావలి రూరల్ మండలం చంచర్లలో 10 మందికి డబుల్ ఓట్లు ఉన్నాయి, 5 మంది మరణించిన వారి ఓట్లు ఇంకా జాబితాలో దర్శనమిస్తున్నాయి. సీరియల్ నెంబరు 170లో తలపనేని మాలకొండయ్య, 333లో ఇరువూరి, 329లో గుర్రం వెంకమ్మ, 93లో నన్నూరి అరుణ, 562లో నానురి అరుణలు మృతి చెందినా వారికి ఓట్లు ఉంచడం విశేషం.

● అల్లూరులో...

అల్లూరులో 281 నెంబరు బూత్‌లో మృతి చెందిన పైడిమాని సురేష్‌బాబు, మావులూరు చిన్నయ్యలకు ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయి. అలాగే 272 నెంబరు బూత్‌లోని ఓటరు జాబితాలో ఒకరి పేరుతో మరొకరి ఫొటోలు ఉన్నాయి. ఇలా ఓటరు జాబితాల్లో తప్పులు తడకలుగా ఏర్పడి ఉన్నాయి. వీటిని సవరించి యధావిధిగా ఓటరు జాబితాను తయారు చేయకపోతే దొంగ ఓట్లు వేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఓటర్లు అంటున్నారు.

కొత్త జాబితాలోనూ పాత తప్పులే...

చేజర్ల: కేంద్ర ఎన్నికల సం ఘం ముద్రించిన ఓటరు తుది జాబితాలో లోపా లు కుప్పలుగా వెలుగులోకి వస్తున్నాయి. తొలగిం చని మృతుల పేర్లు.. సున్నాతో ఇంటి నెంబర్లు, భార్యకు ఒకచోట, భర్తకు మరోచోట, ఓటు ఉన్న వారికే మరో ఓటు ఇలా అనేక తప్పులతో ఓటర్లు విస్తుపోతున్నారు. వీటితో పాటు సంబంధిత ఓటర్ల ఫోటోలు కూడా సరిగా కనపడకుండా ఉన్నాయి. ఉదాహరణకు ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలంలోని పోలింగ్‌స్టేషన్ నెంబరు 261లో సీరియల్ నెం.1102 ఉన్న ఓటు పక్కనే ఉన్న 1116లో కూడా అదే పేరు ఉండడం తో ప్రజలు అవాక్కవుతున్నారు. అలాగే అక్కడ క్కడా వలసదారుల ఓట్లు కూడా యధావిధిగా కొనసాగుతున్నాయి. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ఇవే తప్పులు ఉన్నాయని, ఇకనైనా సంబంధిత అధికారులు గజిబిజిగా ఉన్న ఓటర్ల జాబితాలను పరిశీలించి, సవరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఒకే పేరుతో రెండు సీరియల్ నెంబర్లు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	143
లేయర్ లైవ్	80
స్కిన్ చికెన్	252
స్కిన్‌లెస్	280
లేయర్	136

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 5884
వెండి కిలో ధర	రూ. 73,000
వెండి ఒక గ్రాము	రూ. 75.00



శ్రీశైల మల్లన్నకు స్వర్ణ రథం

● బహూకరించిన వేమిరెడ్డి దంపతులు

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 16 : శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి ఢిల్లీ స్థానిక సలహామండలి చైర్‌పర్సన్ ప్రశాంతిరెడ్డి దంపతులు శుక్రవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వర్ణ రథాన్ని కానుకగా అందించారు. స్వామివారి మహాకుంభాభిషేకం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో స్వర్ణరథ ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ప్రారంభోత్సవ అనంతరం స్వామి, అమ్మవార్లను రథంపై కొలువుదీర్చి శ్రీశైలం పురవీధుల్లో ఊరేగించారు.

ఆభరణాల కోసమే హత్య

● నగలు దోచుకొని మృతదేహాల దహనం
● నిందితుడి అరెస్టు
● ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి



నిందితుడి వివరాలు తెలుపుతున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 16: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఇద్దరు వృద్ధ మహిళల హత్య కేసు వెనుక బంగారు ఆభరణాల దోపిడీయే కారణమని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. ఆ నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. వాటి వివరాలను శుక్రవారం నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ మీడియాకు వెల్లడించారు. వెంకటాచలం మండలం కందలపాడుకు చెందిన కప్పిరి గిరీష్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆన్‌లైన్ జూదాలకు బానిసైన అతను రూ.లక్షల్లో అప్పులు చేశాడు. వాటిని తీర్చేందుకు ఇప్పటికే కుటుంబసభ్యుల నగలు కుదవపెట్టాడు. గిరీష్ అన్న రవీంద్ర వెంకటాచలం మండలం చెముడుగుంటలో కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇటీవల అతను ఇల్లు నిర్మించుకుంటుండటంతో కూరగాయల దుకాణం చూసుకోమని గిరీష్‌కు చెప్పారు. అప్పుల వారి ఒత్తిళ్లు పెరగడం, కుదవ పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించక పోతే వేలం వేస్తామని కుదవ వ్యాపారి హెచ్చరించ డంతో డబ్బు కోసం గిరీష్ ప్రయత్నించసాగాడు. ఇదిలా ఉండగా చెముడు గుంటలోని పవన్‌కాలనీకి చెందిన మేకల జయలక్ష్మి అలియాస్ జయమ్మ(67), గంగవరపు రాజేశ్వరి అలియాస్ రాజేశ్వరమ్మ(70) కూరగాయల కోసం గిరీష్ దుకాణానికి వచ్చేవారు. వారి ఒంటిపై బంగారు నగలను చూసిన గిరీష్ ఎలాగైనా వాటిని దొంగిలించాలని, కుదరని పక్షంలో వృద్ధురాళ్లను హత్య చేసైనా నగలు దోచుకొని వాటిని అమ్మి అప్పులు తీర్చాలని భావించాడు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం జయమ్మ, రాజేశ్వరమ్మ కూరగాయల కోసం దుకాణానికి వచ్చారు. వారిని మాటల్లో పెట్టిన గిరీష్ వెనుక గదిలో తాజా కూరగాయలు ఉన్నాయని తెచ్చుకోమని చెప్పాడు. ముందుగా గదిలోకి వెళ్లిన జయమ్మ తలపై గిరీష్ రోకలి బండతో మోదా డు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందాడు. కొద్ది సేపటికి గదిలోకి వచ్చిన రాజేశ్వరమ్మను సైతం రోకలితో తలపై కొట్టి గొంతు కోసి హత్య చేశాడు. మృతుల ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకొని దుకాణానికి దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకుకు వెళ్లి డీజిల్ కొనుగోలు చేశాడు. అనంతరం మృతదేహాలను మూటల్లో కట్టి ఆటోలో రూరల్ ప్రాంతంలోని అంబాపురం వద్ద జామాయిల్ తోటలోకి తీసుకెళ్లి డీజిల్‌తో తగులబెట్టాడు.

సీసీ కెమెరా ఫుటేజీలతో గుర్తింపు

కూరగాయలు కొనేందుకు వెళ్లిన జయమ్మ, రాజేశ్వరమ్మ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వారి కోసం చుట్టు పక్కల గాలించారు. 13వతేదీ జయమ్మ కుమార్తె అనీలా వెంకటాచలం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ బీ అంకమ్మ దర్యాప్తు చేపట్టారు. కూరగాయల దుకాణం సమీప ప్రాంతంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించగా గిరీష్ ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించింది. దీంతో ఈనెల 15వతేదీన గిరీష్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా బంగారు ఆభరణాల కోసం వృద్ధురాళ్లను హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. దీంతో పోలీసులు అతని వద్ద నుంచి తొమ్మిది సవర్ల బంగారు ఆభరణాలు, ఆటో, హత్యకు వినియోగించిన రోకలి బండ, చాకులను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన ఇన్‌స్పెక్టర్ అంకమ్మ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో దుకాణాల వద్ద కాటాలు పరిశీలిస్తున్న అధికారులు



తూనికలు, కొలతల్లో మోసం చేస్తే కఠిన చర్యలు

ఉదయగిరి, ఫిబ్రవరి 16: వస్తు విక్రయదారులు తూనికలు, కొలతల్లో వినియోగదారులను మోసం చేస్తే చర్యలు తప్పవని ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాల తూనికలు, కొలతల డిప్యూటీ కంట్రోలర్ కే ఐజాక్ హెచ్చరించారు. శుక్రవారం ఉద యగిరి, సీతారామపురం, మర్రిపాడు మండలాల్లో మూడు బృందాలు దాడులు నిర్వ హించినట్లు చెప్పారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల క్ట్రానిక్ కాటాలు ఏడాదికి ఒకసారి చెక్ చేయించుకోవాలని. నాన్ ఎలక్ట్రానిక్ కాటాలు రెం డేళ్లకోసారి రాళ్లకు ముద్రలు వేయించుకోవాలన్నారు. పలు కాటాల్లో అవకతవకలను గుర్తించి కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధించారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్లు కరీముల్లా, రాందాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

11 దుకాణాలపై కేసులు

మర్రిపాడు : మండల కేంద్రం మర్రిపాడులో శుక్రవారం తూనికలు, కొలతల అధికారులు పలు అంగళ్లపై దాడులు నిర్వహించారు. ఆ శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సిబ్బంది చికెన్, ప్రొవిజన్స్, కూరగాయలు తదితర దుకాణాలను తనిఖీ చేశారు. 11 దుకాణాల్లో మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసి జరిమానా విధించారు.

జీజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 16 : నెల్లూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. న్యూరా లజిస్టులు డాక్టర్ ఫణికుమార్, డాక్టర్ లావణ్య, న్యూరోసర్జన్ డాక్టర్ ధీరజ్, డాక్టర్ దినేష్, యూరాలజిస్టులు డాక్టర్ జయరాజ్, డాక్టర్ సాయికృష్ణ, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వరుణ్ ప్రకాష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ మాట్లాడుతూ రూమ్ నెంబర్ 12లో న్యూరాలజీ, యూరాలజీ సూపర్‌స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే రూమ్ నెంబర్ 40లో సర్జికల్ అంకాలజీ, రేడియో అంకాలజీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు రోగులకు అందేలా చూస్తామని పేర్కొన్నారు.

విశ్వకర్మ పథకంపై నేడు అవగాహన సదస్సు

నెల్లూరు (వెంకటేశ్వరపురం), ఫిబ్రవరి 16 : ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై శనివారం నెల్లూరులో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ఎన్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని ఏపీ టూరిజం హరిత హోటల్‌లో ఉదయం 10.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. చేతి వృత్తులు, హస్తకళాకారులకు ఎంతగానో ఉపయోగకరమైన ఈ సదస్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

40 శాతం సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 16 : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా గ్రూపులుగా ఏర్పడిన రైతులకు ప్రభుత్వం 40శాతం సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు అందిస్తుందని జిల్లా వ్యవసాయాధికారి పీ సత్యవాణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో 32 మండలాల నుంచి 41 గ్రూపులను ఎంపిక చేసినట్లు తెలిపారు. 41 మంది అభ్యర్థులను పైలెట్లుగా ఎంపిక చేసి 29 మందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఉదయగిరి, వెంకటాచలం, రాపూరు, లింగ సముద్రం, గుడ్లూరు మండలాల నుంచి గ్రూపులు ఏర్పాటు చేయాల్సి ఉందని ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులు ముందుకు వచ్చి స్థానిక అధికారులను సంప్రదించాలని కోరారు. పైలట్ అభ్యర్థిగా ఎన్నికయ్యే వ్యక్తి ఇంటర్మీడియట్, అగ్రికల్చర్ డిప్లమో, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ఏదైనా ఉత్తీర్ణులై 18-65 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. అతని కుటుంబ సభ్యులకు పొలం ఉండాలని తెలిపారు. ఎంపికైన పైలట్‌కు ప్రభుత్వం ఉచితంగా 12రోజులు శిక్షణ ఇస్తుందని పేర్కొన్నారు.



మండలంలోని మర్రిపాడులో వరి పొలాలు నీట మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మర్రిపాడు సమీపంలో కావలి కాలువ కట్టలు వర్షాలకు కరిగి బలహీనంగా ఉన్నాయి. కాగా, కావలి కాలువకు 500 క్యూసెక్కుల పైన నీటిని విడుదల చేయడంతో కట్టలు పల్లంగా ఉన్నచోట నీటి ప్రవాహం పొలాల్లో చేరి మోకాలి లోతు నీరు చేరాయి. దీంతో వరిపంట దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావలి కాలువ సెక్షన్ అధికారులు స్పందించి నీటి విడుదలను తగ్గించాలని కోరుతున్నారు. - సంగం

పొగాకు బోర్డు వైస్ చైర్మన్‌గా గుత్తా వాసుబాబు



పొగాకు బోర్డు వైస్ చైర్మన్‌గా ఎన్నికైన గుత్తా వాసుబాబును అభినందిస్తున్న బోర్డు అధికారులు, డైరెక్టర్లు

కందుకూరు, ఫిబ్రవరి 16: పొగాకుబోర్డు వైస్ చైర్మన్‌గా కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెంకు చెందిన గుత్తా వాసుబాబు ఎన్నికయ్యారు. ఆయన వ్యాపార ప్రతినిధుల కోటాలో ప్రస్తుతం పొగాకు బోర్డు సభ్యుడిగా ఉన్నారు. కాగా శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో వాసుబాబును పొగాకుబోర్డు వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ వ్యాపార ప్రతినిధి కోటాలో పొగాకుబోర్డు వైస్ చైర్మన్‌గా ఎన్నికైనప్పటికీ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు పొగాకు రైతుల సాదకబాధకాలపై సంపూర్ణ అవగాహన ఉందని, వారి సమస్యల పరిష్కారానికి, గిట్టుబాటు ధర కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు, కార్యదర్శి దివి వేణుగోపాల్, సభ్యులు, అధికారులు అభినందించారు.

కంటైనర్ నౌక రాకతో అపోహలు తొలగాయి : మంత్రి కాకాణి



కంటైనర్ నౌకను పరిశీలిస్తున్న మంత్రి కాకాణి

ముత్తుకూరు, ఫిబ్రవరి 16 : కంటైనర్ నౌక రాకతో టెర్మినల్ పోర్టుపై ఉన్న అపోహలు తొలగిపోయాయని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కృష్ణపట్నం పోర్టులో లంగర్ వేసిన కంటైనర్ నౌకను శుక్రవారం పోర్టు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంటైనర్ నౌక వస్తుందన్న సమాచారాన్ని పోర్టు అధికారులు ఇవ్వగానే ప్రజలందరికీ వాస్తవాలు తెలియజేసేందుకు మీడియాతో కలిసి కృష్ణపట్నం పోర్టుకు వచ్చామన్నారు. ప్రస్తుతం వచ్చిన గినా కంటైనర్ నౌక ద్వారా 900 కంటైనర్‌లు కృష్ణపట్నంలో అన్‌లోడ్ అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్టు సీఓఓ రంజన్‌బాబు, అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, ప్రతినిధులు వేణుగోపాల్, మృత్యుంజయ రామ్, వైసీపీ నాయకులు రాగాల వెంకటేశ్వర్లు, నెల్లూరు శివప్రసాద్, చిన్నపరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు కుటుంబానికి అండగా ఉంటాం

● ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పిల్లలకు విద్య
● మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు
● రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందజేత

బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న బొల్లినేని



కొండాపురం, ఫిబ్రవరి 16: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబానికి అండగా ఉంటామని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు భరోసా ఇచ్చారు. ఇటీవల మండలంలోని గొట్టిగుండాలకు చెందిన కౌలురైతు పులివర్తి శ్రీనివాసులు వ్యవసాయంలో తీవ్ర నష్టాలు వచ్చి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. దీనిపై స్పందించిన బొల్లినేని శుక్రవారం ఆ గ్రామానికి వెళ్లి బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.1.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అందులో బొల్లినేని రూ.25 వేలు, ఆయనవెంట ఉన్న టీడీపీ మండల నాయకులు అందరూ కలసి రూ.1.25 లక్షలు అందజేశారు. కాగా బాధితుడి 6 ఏళ్ల లోపు ఇద్దరు పిల్లలను ఎన్టీఆర్ ట్రస్టుద్వారా చదివించేందుకు ఏర్పాట్లు చేస్తానని బొల్లినేని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల టీడీపీ కన్వీనర్ ఎమ్.ఓంకారం, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, రైతు కార్యదర్శి పీ.రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జి. సీహెచ్.వెంకటాద్రి, నాయకులు డీ.రామమోహన్, టీ.లక్ష్మీనారాయణ, గద్దె రామక్రిష్ణ, నర్రా చెంచునాయుడు, చాగంటి క్రిష్ణ, నర్రా శివన్నారాయణ, బీ.మాచర్ల తదితరులున్నారు.

మే 31లోపు అకౌంట్స్ ఆడిట్ పూర్తి చేయండి

నెల్లూరు(జడ్పీ): విద్యుత్ శాఖకు సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరం అకౌంట్స్‌కు మే 31వ తేదీలోపు ఆడిట్ పూర్తి చేయాలని అధికారులను విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ ఆదేశించారు. నెల్లూరులోని విద్యుత్ భవన్‌లో శుక్రవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలను సక్రమంగా పొందుపరిచారో లేదో పరిశీలించుకోవాలన్నారు. వినియోగదారులకు డిజిటల్ పేమెంట్లపై మరింత అవగాహన కల్పించాలన్నారు. ఆడిట్‌కు సంబంధించి మొత్తం కంప్యూటరైజ్‌డ్ చేయడం జరిగిందని, పేపర్ వర్కు ఎక్కడా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఈఈ శేషాద్రి బాలచంద్ర, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అధ్యాపకుల క్రీడలు



క్రీడల్లో ప్రతిభ చాటి బహుమతులు అందుకున్న అధ్యాపకులు

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 16 : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ప్రభుత్వ బీఈడీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం వీఎస్‌యూ అంతర్ కళాశాలల అధ్యాపక పురుషుల విభాగం క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీల్లో అధ్యాపకులు పాల్గొని ప్రతిభ చాటారు. బహుమతి ప్రదానోత్సవంలో డీఎస్ డీవో ఆర్‌కే యతిరాజ్ మాట్లాడుతూ అధ్యాపకుల క్రీడలు యువ క్రీడాకారులు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో సీహెచ్ మణికంఠ, ఐ శివా రెడ్డిలు, డబుల్స్ విభాగంలో ఐ శివారెడ్డి-డాక్టర్ ఏ శ్రీనివాసరావు, సీహెచ్ మణికంఠ-డాక్టర్ ఎన్ ప్రవీణ్‌కుమార్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. టేబుల్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో పీ భాస్కర్‌రావు, సీహెచ్ మణికంఠ, డబుల్స్ విభాగంలో డాక్టర్ ప్రసాద్‌రెడ్డి- పీ భాస్కర్‌రావు, సీహెచ్ మణికంఠ-సుదీప్ విజేత లుగా నిలిచారు. చెస్ విభాగంలో కిరణ్‌కుమార్ ప్రథమ, డాక్టర్ హనుమారెడ్డి ద్వితీయ స్థానాలు సాధించారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహక చైర్మన్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వేణుగోపాల్, ఫిజికల్ డైరెక్టర్ ఎం రవీంద్రబాబు, అధ్యాపకులు, పీడీలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై వామపక్షాల నిరసన



కందుకూరు : ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ, సీఐటీయూ నేతలు



ఆత్మకూరు : అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం, రైతు సంఘం, సీఐటీయూ నాయకులు

కావలి, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్‌మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు శుక్రవారం చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా కార్మిక సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో కావలి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఏరియా వైద్యశాల నుంచి గాంధీబొమ్మ, కోర్టుసెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి తిరిగి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఉదయగిరి రోడ్డు సెంటర్‌లో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పసుపులేటి పెంచలయ్య, జీ. మధుసూదనరావు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కే.నాగరాజు, ఎల్ లక్ష్మీరెడ్డి, శ్యామల, క్రిష్ణమోహన్, జాన్, చిన్ని, రాజగోపాల్, నరసింహారావు, కార్మికసంఘాల నాయకులు తన్నీరు వెంకటేష్, మల్లె అంకయ్య, గుంజి కిషోర్, తురక శీనయ్య, టీ.పోలయ్య పాల్గొన్నారు.

కందుకూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతులు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన గ్రామీణ బంద్‌లో భాగంగా శుక్రవారం కందుకూరులో ఏఐటీయూసీ, సీఐటీయూల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతులు, కార్మికులతో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి పోస్టాఫీసు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అక్కడ మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు బీ.సురేష్‌బాబు, ఎస్‌ఏ గౌస్, వై.ఆనంద్‌మోహన్, రామమూర్తి, ఉప్పు వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి రాము, ఎం. పద్మ, డీఎం రాయుడు, నీలిశెట్టి నరసయ్య, కాకుమాని రమణమ్మ, మెండా మహేంద్ర, పులి నాగేశ్వరరావు, దార్ల శేషమ్మ, రమేష్ పాల్గొన్నారు.

లింగసముద్రం : మండలంలో చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌కు సీఐటీయూ నేతలు, అంగన్‌వాడీ వర్కర్లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. స్థానిక తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద నిర్వహించిన సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సీహెచ్ రమాదేవి, సీహెచ్ ప్రభావతి, ప్రమీల, షేక్ ఫరీమా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చింతా సుధాకర్, రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: కేంద్ర ప్రభుత్వంలోనూ రాష్ట్ర ప్రభుత్వంలోనూ పేదల జీవితాలు ఛిద్రమైపోతున్నాయని సీపీఎం మండల అధ్యక్షుడు పాటి భాస్కర్ అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అల్లూరులో శుక్రవారం సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రషీద్, ఏడుకొండలు, శ్రీను, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: గుడ్లూరులో సీఐటీయూ, సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం దగ్గర నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కేంద్రప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు, నాయకులు మద్దిశెట్టి జాలయ, వల్లెపు కొండయ్య, దామా కృష్ణయ్య పొందూరి కొండమ్మ, ఎం. వెంకటేశ్వర్లు, ఎస్‌కే ఖాదర్ బాషా, నుంకరి విజయలక్ష్మి, గుత్తి స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని జిల్లా నాయకులు మాదాల రమణయ్య తెలిపారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విదానాలకు నిరసనగా వలేటివారిపాలెం స్టేట్‌బ్యాంక్ ముందు సీఐటీయూ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, సుబాను అంగన్‌వాడీ కార్యకర్తలు రాధ, చెంచులక్ష్మి, వరలక్ష్మి, సుజాత, ప్రశాంతి, సలోమి, సుభాషిణిపాల్గొన్నారు.

చిట్టమూరు/చిట్రగుంట: కార్మిక కరకుల సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదని మండల సీఐటీయు అధ్యక్షుడు చల్లా నరహరి అన్నారు. భవన కార్మికులు, చేతివృతుల కార్మికులతో కలసి తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ విజయకుమారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకయ్య, భవన కార్మిక సంఘం అధ్యక్షుడు బాదుల్లా, శీనయ్య, వేణు, తిరుపతిరావు, కృష్ణారెడ్డి, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు: ఉలవపాడులో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూయించి బంద్‌కు సహకరించాలని కోరారు. అనంతరం వినాయకుడి గుడి సెంటర్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆటో వర్కర్ల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలో రైతు సంఘం, సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద నుంచి మున్సిపల్ బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు జి శివప్రసాద్, కొండమూరి హజరత్తయ్య, సీపీఎం నాయకులు జి లక్ష్మీపతి, ఆత్మకూరు నాగయ్య, కె డేవిడ్‌రాజు, ఏపీ రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, కృష్ణమోహన్, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగం, ఎల్ఐసీ, ఆర్టీసీ, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తదితర యూనియన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతసాగరం: సీఐటీయూ పిలుపు మేరకు కార్మికులు బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా తహసీల్దారు కార్యాలయంకు చేరుకొని ఆందోళన చేశారు. ఈసందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రం డీటీ సుజాతకు అందించారు. కార్యక్రమంలో నాయకులు అన్వర్‌బాష, మీరామొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి: కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం ఉదయగిరిలో భారత్‌బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు కాకు వెంకటయ్య, ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీఐటీయూ నాయకులు ఫరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం



సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

సంగం, ఫిబ్రవరి 16: స్థానిక చెక్‌పోస్టు కాలనీలో ఉన్న మాతా పరమేశ్వరి ఆలయ సన్నిధిలో మాఘమాసం సందర్భంగా శుక్రవారం సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో దంపతులు వ్రతంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కరుణాకర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, శ్రీనివాసులు యాదవ్, శ్రీనివాసులురెడ్డి, శేషయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

అనంతసాగరం, ఫిబ్రవరి 16: సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో తాజ్‌మస్రూర్ సూచించారు. కార్యాలయంలో శుక్రవారం వీఏఏ, హార్టీకల్చర్, పశువైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొందరు విధులకు హాజరుకాకుండా ఫీల్డు మీద ఉన్నట్లు చెప్పి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీల ప్రారంభం

ఆత్మకూరు, ఫిబ్రవరి 16 : మున్సిపాల్టీ పరిధిలోని 23వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి స్థానిక కౌన్సిలర్ చెరుకూరు కామక్షయ్య నాయుడుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన నెల్లూరుపాలెం సెంటర్‌లోని దివంగత రాష్ట్ర మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం విజయీభవ యాత్రలో భాగంగా నెల్లూరుపాలెంలోని ఎస్టీ, ఎస్సీ, ముస్లిం కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ మహబూబ్‌బాషకు రూ. 50 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైసీపీ పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనందరెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన భూమిని ఇప్పించాలని రైతు ఆందోళన



అగ్రిమెంటు, పాసుబుక్ చూపిస్తున్న బాధిత కుటుంబం

వింజమూరు, ఫిబ్రవరి 16: ఆక్రమణకు గురైన తన భూమిని తనకి ఇప్పించాలంటూ వింజమూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన గంజిబోయిన యమున రావు అనే రైతు తహసీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన వ్యక్తంచేశాడు. తన తండ్రి పేరు మీద ఉన్న ఒక ఎకరా 98 సెంట్లు ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించాడని, 2006లో తన తండ్రి చనిపోతే 2012లో అగ్రిమెంట్ చేసినట్లు తప్పుడు పత్రాలను సృష్టించారని పేర్కొన్నాడు. తమ భూమి తమకు ఇప్పించకుంటే ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని తెలిపాడు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 16: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం మండలంలోని వీఆర్ఏలు డిప్యూటీ తహసీల్దారు కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు దుగ్గయ్య మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి విజయవాడలో ఈనెల 18, 19, 20వ తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపడతామని, ప్రభుత్వం స్పందించకపోతే 20వ తేదీ అనంతరం నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్రీనివాసులు, పురుషోత్తం, ఫరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం లక్ష్యాలు సాధించాలి

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 16: ఉదయగిరి క్లస్టర్ పరిధిలోని బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని లీడ్‌బ్యాంకు మేనేజర్ ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల సభ్యులకు, రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాల రికవరీ శాతం నూరు శాతం ఉండాలన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం రవిసింగ్, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమశిల ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న సోమశిల ఉద్యోగులు

అనంతసాగరం, ఫిబ్రవరి 16: సోమశిల జలాశయం సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట శుక్రవారం భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల రిబ్బన్‌లు కట్టుకొని నిరసన తెలిపారు. పెండింగ్ బాకాయిలు, జీపీఎఫ్ తదితర సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు చంద్రశేఖర్, ఉత్తయ్య, మహేశ్వరయ్య, రామయ్య, బాలగురవయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళను కాపాడిన యువకులు

అనంతసాగరం, ఫిబ్రవరి 16: మండలంలోని పాతదేవరాయపల్లిలో శుక్రవారం మతిస్థిమితం లేని జీ విజయమ్మ అనే మహిళ గ్రామ సమీపంలోని బావిలో ప్రమాదవశాత్తు పడిపోయింది. గుర్తించిన స్థానిక యువకులు నిశాంత్, నరేంద్ర, మధు బావిలోకి దిగి ఆమెను బయటకు తీసి రక్షించారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి : యూటీఎఫ్



పోస్టుకార్డులు చూపుతున్న యూటీఎఫ్ నేతలు

చేజర్ల, ఫిబ్రవరి 16: పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని సీఎం జగన్ విస్మరించాడని చేజర్ల మండల యూటీఎఫ్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో సీపీఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీ నాయకులకు పోస్టుకార్డులు రాశారు. పాత పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చిన వారికే తమ మద్దతు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి రమణయ్య, జిల్లా కౌన్సిలర్ పోలయ్య, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడిపై విచారణ



విలేకర్లతో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

సీతారామపురం, ఫిబ్రవరి 16 : మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల పట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని అభియోగాలు రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, కావలి డిప్యూటీ డిఇవో, ఎంఈఓల ఆధ్వర్యంలో శుక్రవారం మోడల్ స్కూల్‌లో విచారణ జరిపారు. అనంతరం అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదుపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల అభిప్రాయాలను విడివిడిగా తెలుసుకొని లిఖిత పూర్వకంగా నివేదికలు తయారుచేసి జిల్లా కలెక్టర్‌కి, జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించడం జరుగుతుందని, తదుపరి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డిప్యూటీ డిఇవో రఘురామయ్య, సీతారామపురం మండల డిప్యూటీ తహసీల్దారు, ఐసిడిసి ఉదయగిరి సిడిపిఓ లావణ్య, వరికుంటపాడు ఎంఈఓ తోట శ్రీనివాసులు, సీతారామపురం ఎంఈఓ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

నకిలీ ఇన్సూరెన్స్‌లతో పట్టుబడితే చర్యలు

కావలి రూరల్, ఫిబ్రవరి 16: వాహనాలకు నకిలీ ఇన్సూరెన్స్‌లు చేసి రోడ్లపై తిరుగుతూ చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ పట్టుబడితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ సుందరరావు పేర్కొన్నారు. కావలి పట్టణంలోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ భద్రతా మాసోత్సవాలల్లో భాగంగా శుక్రవారం వాహనాల బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, మారుతి, ఇఫ్కోటోకియో ఇన్సూరెన్స్ ప్రతినిధులు ఆదినారాయణ, కరీమ్, లారీ యూనియన్ అధ్యక్షుడు మండలి క్రిష్ణారావు, కార్యదర్శి రంగారెడ్డి, ఆటో, లారీ, క్యాబ్ వాహన దారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కరేడు విద్యార్థులు

ఉలవపాడు, ఫిబ్రవరి 16 : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు మండలంలోని కరేడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పీ శ్రీనివాసులు, పీడీ ఓగుబోయిన శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఈనెల 21 వతేది నుంచి 23 వరకు సత్తెనపల్లిలో జరిగే కబడ్డీ పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులకు తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ బోడ్డు శ్రీధర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మాలకొండకు రూ.50.20 లక్షల ఆదాయం

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 16 : మండలంలోని మాలకొండ లక్ష్మీరసింహస్వామికి దుకాణాలు వేలం పాటలు ద్వారా రూ. 50.20 లక్షలు ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.బీ శ్రీనివాసరావు తెలిపారు. మాలకొండ కల్యాణ మండపంలో కందుకూరు గ్రూపు దేవాలయం కార్యనిర్వాహణాధికారి యడ్లపల్లి భైరాగి చౌదరి పర్యవేక్షణలో శుక్రవారం దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వాహన పార్కింగ్ రుసుం పాటను రూ.26.05 లక్షలు, చీరలు, జాకెట్లు విక్రయం రూ.24.15 లక్షలకు పాడుకున్నట్లు తెలిపారు. తలనీలాలు, కొబ్బరిచిప్పలు, కొబ్బరికాయ అంగళ్లు, ఫలహారశాల , పాదరక్షలు భద్రపరచు పాటలు వాయిదా పడినట్లు తెలిపారు. వాయిదా పడిన పాటలు తిరిగి ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.

సామాజిక భద్రత పథకాలు వినియోగించుకోవాలి

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 16 : సామాజిక భద్రత పథకాలయిన ప్రధానమంత్రి బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పింఛన్ యోజన పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ మహమ్మద్‌మున్వర్ తెలిపారు. మండలంలోని పోకూరులో స్టేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత కార్యక్రమం జరిగింది. స్టేట్‌బ్యాంక్‌లలో సామాజిక పథకాలపై కళాజాత బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ రఘుకుమార్, కళాజాత బృందం సభ్యులు విజయ్, చిరంజీవి, వినోద్, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 16 : వలేటివారిపాలెం హైస్కూల్‌లో శుక్రవారం సరస్వతి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం కమల్‌కుమార్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి నూరుశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, టీచర్లకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలని సూచించారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఆదరణ కేంద్రంలో దుస్తుల పంపిణీ

చిట్రగుంట, ఫిబ్రవరి 16: బోగోలు మండలం ముంగమూరులోని భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీలో శుక్రవారం కుందుర్తి సాయిప్రవీణ్, స్వాతిల కుమారుడు సాయిభవ్యాన్స్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు దుస్తులు, భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు వెంకట్రావు, వేణు, అశోక్, ఆదరణ కేంద్ర నిర్వాహకులు సింహాద్రిరావు, భవానీ తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల ఆవేదన ప్రభుత్వానికి అర్థం కాదా?

కావలిటౌన్, ఫిబ్రవరి 16: ఉద్యోగుల ఆవేదన ప్రభుత్వానికి అర్థం కాదా అని ఏపీ ప్రభుత్వ ఉద్యోగలు జేఏసీ కావలి డివిజన్ ఛైర్మన్ శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఏరియా వైద్యశాల, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు ఉద్యోగులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు.. అభివృద్ధికి చోటు : యువత

కావలి, ఫిబ్రవరి 16: తొలిసారి ఓటు హక్కు పొందిన యువకులు టీడీపీకి ఓటు. అభివృద్ధికి చోటంటూ నినదించారు. కావలి ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డిని ముసునూరులోని ఆయన నివాసంలో శుక్రవారం వారు కలిసి మద్దతు తెలిపారు. అలాగే కావలి రూరల్ మండలం సర్వాయపాలెం, చెన్నాయపాలెంకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, సానుభూతిపరులు టీడీపీలో చేరారు. ఆగ్రామాల నుంచి వారు ర్యాలీగా వస్తూ ట్రంకు రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి ఎన్టీఆర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముసునూరులో ఉన్న కావ్య నివాసానికి చేరుకుని అక్కడ పార్టీలో చేరగా కావ్య వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కోడి పందెంరాయుళ్ల అరెస్టు

ఉలవపాడు, ఫిబ్రవరి 16: మండలంలోని రాజుపాలెం సపోటా తోటలో కోడి పందేల స్థావరంపై ఎస్సై బాజీరెడ్డి శుక్రవారం దాడులు చేసి ఆరుగురిని పట్టుకుని 5 కోడిపుంజులు, రూ.10,500 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జగన్ విద్వేషానికి అమరావతి నాశనం : ఇంటూరి

కందుకూరు, ఫిబ్రవరి 16: అమరావతి రైతుల బ్రతుకుచిత్రంపై తీసిన రాజధాని ఫైల్స్ సినిమా రాష్ట్రంలో సంచలనంగా మారిందని వాస్తవాలను ప్రతిబింబించేలా తీసిన ఈ సినిమాతో జగన్ వెన్నులో వణుకు ప్రారంభమైందని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సినిమా విడుదలైన థియేటర్లలోని అధికారులను పంపించి ప్రదర్శనలను నిలిపివేసే నీచస్థితికి జగన్ దిగజారిపోయాడని పేర్కొన్నారు. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని ఛిద్రంచేసిన జగన్ రాజధాని కోసం భూములిచ్చిన 34వేల మంది రైతుల ఉసురుపోసుకున్నాడని ఆ ఫలితం అనుభవిస్తాడన్నారు.

కనుల పండువగా రథసప్తమి

కావలిటౌన్, ఫిబ్రవరి 16: పట్టణంలోని బృందావనం కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం జరిగిన రథసప్తమి వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరాం మాల్యాద్రి పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం 5-30 గంటలకు సూర్యప్రభ వాహన సేవలతో ప్రారంభమైన సేవలు అనంతరం చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హనుమంతసేవ, చక్రస్నానం, కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, రాత్రి 9గంటలకు చంద్రప్రభ వాహనంతో వేడుకలు సమాప్తమయ్యాయి. ముసునూరు హనుమత్ క్షేత్రంలో కచ్చేరిమిట్ట శ్రీవారి ఆలయాల్లో రథసప్తమి వేడుకలు జరిగాయి. వెంగళరావునగర్ కొత్త శివాలయం ఆవరణలో ఉన్న సూర్య భగవానుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

చిట్రగుంట : బోగోలు మండలం కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో వెలసి ఉన్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి పర్వదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు ఉదయం శాస్త్రోక్తంగా స్వామిఅమ్మవార్లకు అభిషేక, దూప కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అలంకార మండపంలో సూర్యప్రభ వాహనంపై ఉత్తర ముఖంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో మేళతాలాలతో స్వామి వారు ఊరేగారు. రాత్రి చంద్రప్రభ వాహనోత్సవం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, పాలక మండలి సభ్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ఫైల్స్ చిత్రం విడుదలతో వైసీపీలో వణుకు

కొండాపురం, ఫిబ్రవరి 16: రాజదాని ఫైల్స్ చిత్రం విడుదలతో ముఖ్యమంత్రి జగన్‌తోపాటు వైసీపీలో వణుకు మొదలయ్యిందని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా యాత్ర-1 చిత్రం థియేటరులలో ఆడుతున్నప్పటికీ ఎవ్వరూ ఆటంకం కలిగించలేదని, ఆదే వైసీపీ శ్రేణులు రాజదాని ఫైల్స్ సినిమా ఆడనివ్వకుండా థియేటర్లకు నోటీసులు ఇచ్చారన్నారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకుడు నర్రా నరసింహనాయుడు భార్య విజయమ్మను ఆయన పరామర్శించారు. ఆయనవెంట టీడీపీ మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం ఉన్నారు.

కలిగిరి : ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. శుక్రవారం కలిగిరిలో ప్రజాదీవెనలో ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ విజయం సాధిస్తే ప్రజలకు అందించే ఎన్నికలమేనిఫెస్టోని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజ్జం క్రిష్ణారెడ్డి, కాకు మహేష్, పూసా మాల్యాద్రి, కట్టా వెంకటేశ్వర్లు, కర్నాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-మార్కెటింగ్‌పై అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే

కందుకూరు, ఫిబ్రవరి 16: రైతులు గిట్టుబాటు ధరలు పొందేందుకు దళారుల మాయాజాలంతో నష్టపోకుండా ఉండేందుకు ఈ మార్కెటింగ్ వెబ్‌సైట్ ఎంతగానో దోహదపడుతుందని, రైతుల్లో దీనిపట్ల అవగాహన పెంపొందించేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది కృషి చేయాలని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మహీధరరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రకృతికి ఎదురొడ్డి అధిక ఉత్పత్తుల సాధన కోసం పోరాడుతున్నప్పటికీ గిట్టుబాటు ధరలకు ఆ ఉత్పత్తులను అమ్ముకోవటమే సవాల్‌గా మారుతున్నదన్నారు. మార్కెట్ యార్డు సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ పత్తి, వరి సాగు ఈ ఏడాది గణనీయంగా తగ్గినందున మార్కెట్‌సెస్సు వసూళ్లలో అంచనాకన్నా రమారమి కోటి 70 లక్షలు వెనుకబడ్డామని అయితే జామాయిల్‌కు మంచిధర పలుకు తుండటంతో అదనంగా 30 లక్షలు సెస్ వసూలైందని వివరించారు. ఈ సమావేశంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టరు ప్రసాదు, వ్యవసాయాధి కారులు, ఉద్యానవన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'టీఆర్ఆర్'ను సందర్శించిన న్యాక్ బృందం

కందుకూరు, ఫిబ్రవరి 16: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్‌బృందం శుక్రవారం సందర్శించింది. గత సంవత్సరం జరిగిన న్యాక్ అసెస్మెంట్‌లో టీఆర్ఆర్ కళాశాలకు బీ ప్లస్‌ప్లస్ గ్రేడ్ రావటం పట్ల అప్పీలుకు వెళ్లడంతో న్యాక్ బృందం తిరిగి కళాశాలను సందర్శించింది. అస్సాంలోని డాన్‌బాస్కో యూనివర్సిటీ ప్రొఫెసర్ జానీజోష్ నేతృత్వంలో మహారాష్ట్రలోని మరట్వాడా యూనివర్సిటీ ప్రొఫెసర్ డీఎం ఖందారే కో ఆర్డినేటర్‌గా ఉన్న బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎం.రవికుమార్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టరు రాజగోపాలబాబు ఆధ్వర్యంలో అధ్యాపకులు కళాశాలలోని విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలను వివరించి న్యాక్‌లో ఉత్తమ గ్రేడ్‌కు రిఫర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కళాశాలలో ఉన్న తరగతి గదులు, లేబరేటరీలు, గ్రంథాలయం, హరితవనాలతో పాటు సోలార్‌ప్యానల్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి, భూగర్భజలాల పెంపొందించేందుకు ఇంకుడుగుంతలు ఏర్పాటు తదితరాలను వారికి చూయించారు. పరిశీలన అనంతరం కళాశాల స్థితిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు, నరేంద్ర, షేహనాజ్‌బేగం పాల్గొన్నారు.

ఆటపాటలతో అలరించిన విద్యార్థులు

ఉలవపాడు, ఫిబ్రవరి 16 : ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఏర్పాటు చేసిన ఫేర్వెల్ పార్టీలో విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సరస్వతి పూజ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సిరిపురంలో నాసిరకంగా కాలువ నిర్మాణం



సిమెంట్ బస్తాల్లో గడ్డలు చూపుతున్న టీడీపీ నేత

కావలి రూరల్, ఫిబ్రవరి 16: కావలి మండలం సిరిపురంలో మురుగునీటి కాలువల నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయంటూ శుక్రవారం స్థానికులు పనులను అడ్డుకున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా అధికారపార్టీ నేతల ధన దాహంతో నాణ్యతకు తిలోదకాలు పలికారన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అరుంధతీయ వాడలో రూ.2.90లక్షలతో మురుగు నీటి కాలువల పనులు ప్రారంభించారు. నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కొన్ని సిమెంట్ బస్తాలు పనులు జరుగుతున్న చోట తోలారు. ఉదయం కాలువల నిర్మాణాలకు అడుగున బెడ్ వేసేందుకు సిమెంట్ బస్తాలు విప్పగా సిమెంట్ మొత్తం గడ్డలు కట్టి ఉండడంతో అవి చూసిన స్థానికులు నివ్వెరబోయి ఆవిషయాన్ని గ్రామంలోని టీడీపీ నేత గంటా మల్లికార్జున్‌కు చెప్పారు. ఆయనర ఘటనా స్థలికి చేరుకుని పనులు అడ్డుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా కాలువ నిర్మాణ పనులకు వినియోగించేందుకు తెచ్చిన సిమెంట్ గడ్డలు కట్టి ఉందన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, పనులు ఆపించి సిమెంట్ మార్పించామని, నాణ్యతా లోపం లేకుండా కాలువ నిర్మాణ పనులు చేపిస్తామన్నారు.

సుకుమార్ రీఎంట్రీపై మల్లగుల్లాలు

కావలి, ఫిబ్రవరి 16: కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి వైసీపీలోకి రీఎంట్రీపై పార్టీ వర్గాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గురువారం కావలిలోని ఎమ్మెల్యే నివాసానికి వచ్చి సుకుమార్ రీఎంట్రీపై చర్చించారు. సుకుమార్‌రెడ్డి మళ్లీ వస్తే పార్టీకి ఎంతో మేలు జరుగుతుందన్నట్లుగా భాస్కర్‌రెడ్డి చెప్పారు. ఆయన రీ ఎంట్రీ చేస్తే లాభం కన్నా నష్టమే ఎక్కువని పార్టీ కేడర్ అంటున్నది. కాగా సుకుమార్‌రెడ్డి లేకుండా ఎన్నికల నిర్వహణ కష్టమనే భావన ఒక పక్క, ఆయన్ను రీఎంట్రీ చేస్తే ప్రజలు తనను నమ్మరనే భయం మరో పక్క ఎమ్మెల్యే ప్రతాప్‌ను వెంటాడుతోంది. ఈ క్రమంలో అధిష్ఠానం ఒత్తిళ్లకు తలొగ్గి సుకుమార్‌రెడ్డిని తీసుకుంటారా.. లేక స్థానిక కేడర్‌కు భయపడి దూరంగా ఉంచుతారా..? అనేది వేచి చూడాలి.

అట్టహాసంగా 'నలందా' వార్షికోత్సవం

కావలిటౌన్, ఫిబ్రవరి 16: నలందా విద్యాసంస్థలు స్థాపించి 34 వసంతాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమని డిప్యూటీ ఈవో రఘురామయ్య పేర్కొన్నారు. శుక్రవారం గాయత్రినగర్‌లోని నలందా పాఠశాలలో 34వ వార్షికోత్సవ వేడుకలు నలందా విద్యాసంస్థల చైర్మన్ ఎండీ మజహర్ పర్యవేక్షణలో జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘురామయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారులు వెంకటసుబ్బయ్య, గోవిందయ్య, నలందా డైరెక్టర్ వసీం, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

వెంకటాచలం, ఫిబ్రవరి 16: గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులను మూయించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఓడూరు వెంకటకృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు ఇరగాలయ్య, చెంచురామయ్య, నజీర్ బాష, సుధాకర్, వెంకయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపురం : రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రాస్తా రోకో నిర్వహించారు. ముందుగా పీహెచ్‌సీ సర్కిల్ నుంచి ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వద్దకు చేరుకుని నినాదాలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు కొండాపు చెంగళ్‌రావు, పందిటి వెంకటయ్య, కృష్ణయ్య, వెంకటరమణ, శ్రీను, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాపూరు (డక్కిలి) : రైతు, కార్మికుల పట్ల నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి సునీత అన్నారు. శుక్రవారం రాపూరులో కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆర్ సుబ్బారాయుడు, కె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరు: గ్రామీణ బంద్‌లో భాగంగా సీపీఎం కార్యకర్తలు స్థానిక బజారు కూడలిలో శుక్రవారం రాస్తారోకో చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గండవరపు శేషయ్య, మారుబోయిన సుబ్బారావు, బాబు, పెద్దబ్బయ్య, అఫ్రోజ్ శ్రీనివాసరావు, విజయమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.


కోవూరు : రాస్తారోకో చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాళెంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు గోని దయాకర్, నాయకులు నరసింహ, మహబూబ్ బాషా, నాగమ్మ, అల్లంపాటి చిట్టిబాబు, కాకి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

రంగడి రథసప్తమి వైభోగం

● సప్త వాహనాలపై దర్శనం ● ఆలయాల్లో విశేష పూజలు, సేవలు

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 16 : తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు శుక్రవారం కనుల పండువగా జరిగాయి. ఆలయ అర్చకుడు కిడాంబి జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి సప్తవాహన సేవలు భక్తులకు కనువిందు చేశాయి. ఉదయం 6 గంటలకు సూర్యప్రభ వాహనంతో ఇవి ప్రారంభమయ్యాయి. అనంతరం గరుడవాహన సేవ జరిగింది. మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి, ఆలయం మాజీ ఛైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, బాలయ్య సేన అధ్యక్షుడు వై రాము తదితరులు దర్శించుకున్నారు. పెన్నానదిలో అసంపూర్తిగా ఉన్న రంగనాథ ఘాట్‌ను నారాయణ సందర్శించారు. టీడీపీ హయాంలో ప్రారంభించిన ఘాట్ పనులు పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వానికి ఐదేళ్లు చాలలేదని విమర్శించారు. తాను సిటీ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఘాట్‌ను సుందరంగా నిర్మించి భక్తులకు అంకితం ఇస్తానని ప్రకటించారు. కాగా, నగరంలోని పలు ఆలయాల్లో రథసప్తమి వేడుకలు జరిగాయి.

- మూలస్థానేశ్వరాలయంలోని సూర్య సన్నిధిలో తెల్లవారుజాము నుంచి భారీగా అభిషేకాలు జరిగాయి.
- రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం సూర్యప్రభ వాహనంపై పేట ఉత్సవం, రాత్రి చంద్రప్రభపై పేట ఉత్సవం జరిగాయి.
- బాలాజీనగర్ సీతారామ మందిరంలో ప్రత్యేక పూజలు, సూర్య ప్రభ వాహనంలో పేట ఉత్సవం జరిగాయి.
- అయ్యప్పగుడిలోని గురు వాయురప్పన్ మహావిష్ణు ఆలయంలో రథసప్తమీ పూజలు, ప్రాకారోత్సవం జరిగాయి.


చంద్రప్రభ వాహనంపై రంగనాథుడు


గోపూజ చేస్తున్న దత్త విజయానందస్వామి

- మహాత్మాగాంధీనగర్‌లోని శ్రీకృష్ణమందిరంలో విశేష పూజలు, రథసప్తమి ప్రవచనం, స్వామివారికి సహస్ర నామ పారాయణం జరిగాయి.

అష్టలక్ష్మి ఆలయంలో రథసప్తమి వేడుకలు

నగరంలోని అష్టలక్ష్మి ఆలయంలో శుక్రవారం అవధూత దత్తపీఠం ఉత్తరాధికారి దత్త విజయానందస్వామీజీ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు జరిగాయి. ఉదయం సూర్యదేవునికి పూజలు, గోపూజ జరిగాయి. రథసప్తమి వైభవం, ఆదిత్య హృదయ పారాయణం, విశిష్టతలను స్వామీజీ వివరించారు. ఈ సందర్భంగా జరిగిన సౌర యాగంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. సర్వేపల్లి సిస్టర్స్ భక్తిగీతాలను ఆలపించి, భక్తులు, స్వామీజీ ప్రశంసలు పొందారు. సాయంత్రం సరస్వతీ పూజ జరిగింది. ఈ కార్యక్రమాలను ఆలయం మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్, ట్రస్టీలు అనపల్లి అశోక్‌రెడ్డి, పచ్చిపాల ప్రమీలమ్మ, ఏ మస్తాన్‌రెడ్డి, ప్రవీణ్, కొలం సురేష్, రేబాల పట్టాభిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి 16: రథసప్తమి సందర్భంగా భక్తులు జొన్నవాడ ఆలయంలో మల్లికార్జునస్వామి, కామాక్షితాయిలను దర్శించుకున్నారు. స్థానిక కోదండరామ స్వామి, వేణుగోపాల స్వామి, కల్యాణ వేంకటేశ్వరస్వామి, బాబా మందిరాలు, పలు గ్రామాల్లో వైష్ణవాలయాలు, ఆంజనేయస్వామి, రామ, కృష్ణ మందిరాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. జొన్నవాడలో కొలువైవున్న వరదరాజస్వామిశ్రీదేవి, భూదేవి సమేతంగా గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.


జొన్నవాడలో ఊరేగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి

కంటేపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

వెంకటాచలం: మండలంలోని కంటేపల్లి పంచాయతీ గంగిరెద్దుల కాలనీలో వీఎస్‌యూలోని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ డాక్టర్ పీ రామచంద్రారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్ర మంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్, సర్పంచ్ బోనుబోయిన సుగుణమ్మ, జిల్లా యూత్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి, డాక్టర్ కే సునీత, డాక్టర్ బీవి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలోని పలు వార్డుల్లో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లు, వవ్వేరు, బుచ్చి బీటీ రోడ్డు, సచివాలయాలను ఆ వార్డు మాజీ వైస్ ఛైర్మన్ కోటంరెడ్డి లలిత, శ్రీకాంత్‌రెడ్డి, ఆయా వార్డుల్లో కౌన్సిలర్లతో కలసి శుక్రవారం ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ రమణబాబు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మురళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుల నిరసన ర్యాలీ

బుచ్చిరెడ్డిపాళెం: మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టం 106 (1,2)ను రద్దు చేయాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆపార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ మండల కార్యదర్శి సీహెచ్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నాటికి వైసీపీ పూర్తిగా ఖాళీ : సోమిరెడ్డి


టీడీపీలో చేరిన వారితో మాజీ మంత్రి సోమిరెడ్డి

వెంకటాచలం, ఫిబ్రవరి 16 : రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి సర్వేపల్లిలో వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జోస్యం చెప్పారు. నెల్లూరులోని సోమిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని కసుమూరుకు చెందిన 20 కుటుంబాలు సోమిరెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి ప్రజలు టీడీపీ, జనసేనలకు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గుమ్మడి రాజాయాదవ్, ప్రభాకర్‌నాయుడు, వెంకయ్యనాయుడు, ఎం శ్రీనివాసులు నాయుడు, బుర్రా శ్రీను, యాకల రవి, తదితరులు పాల్గొన్నారు.

● ఐరన్ లెగ్ కాకాణి దెబ్బకు వైసీపీ స్మాష్

ముత్తుకూరు : వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఐరన్ లెగ్ అని, ఆయన దెబ్బకు జిల్లాలో వైసీపీ స్మాష్ అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బ్రహ్మదేవంలో శుక్రవారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కాకాణి కాలు పెట్టగానే ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలోకి వచ్చేశారని, ఇంకో ఎమ్మెల్యే వదిలి వెళ్లిపోతే, మరొకరు జనసేతో సంప్రదింపులు చేస్తున్నారన్నారు. అనంతరం గిరిజన కాలనీలో పలు కుటుంబాలు సోమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొమ్మి సురేంద్ర, మల్లికార్జున్‌యాదవ్, ఈపూరు మునిరెడ్డి, కొత్తపల్లి రమేష్, సాయి, విష్ణువర్ధన్‌రావు, తిరుమలశెట్టి సతీష్ పాల్గొన్నారు.

ఎస్ఈఐఎల్ ఎనర్జీకి ప్లాటినం బెంచ్‌మార్కింగ్ అవార్డు

ముత్తుకూరు, ఫిబ్రవరి 16 : స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ నిబద్ధతలో విశిష్ట గుర్తింపు పొందిందని కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోరం ఆఫ్ బిహేవియరల్ సేఫ్టీ నుంచి ప్రతిష్ఠాత్మకమైన ప్లాటినం బెంచ్ మార్కింగ్ అవార్డును దక్కించుకుందన్నారు. ముంబై ఐఐఎంలో జరిగిన 8వ జాతీయ సదస్సులో ఈ అవార్డును ప్రదానం చేశారన్నారు. అవార్డును దక్కించుకున్నందుకు హెచ్ఎస్ఈ బృందాన్ని శుక్రవారం అభినందించారు.


అవార్డు అందుకున్న ఎస్ఈఐఎల్ అధికారులు

వైసీపీలో నీతిపరుడు.. టీడీపీలోకి వస్తే దుర్మార్గుడా ?

● కోవూరు ఎమ్మెల్యేపై దినేష్‌రెడ్డి ఘాటు విమర్శలు

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి 16: వైసీపీలో ఉన్నప్పుడు సూరా శ్రీనివాసులురెడ్డి అవినీతి మరకలేని మంచివ్యక్తి అని బహిరంగంగా చెప్పిన ఎమ్మెల్యే ఆయన టీడీపీలోకి రాగానే దుర్మార్గుడు, అనీతిపరుడైపోయాడా.. ? అని కోవూరు ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం బుచ్చి 11వవార్డులో వార్డు ఇన్‌చార్జి ఎంవీ.శేషయ్యతో కలిసి ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నాడెల్టాలో 400 కోట్లు కాజేసినట్టు సాక్షిలో కథనాలు వేయించిన మీరు అలాంటి వ్యక్తిని వైసీపీలోకి ఏ నిబద్ధతతో తీసుకున్నారో చెప్పాలన్నారు. వైఎస్సార్‌ను ఉరితీయాలని, రౌడీ రాజకీయాలు చేసే జగన్మోహన్‌రెడ్డిని తరిమికొట్టాలన్న మీకు వీటన్నిటికి సమాధానం చెప్పే టికెట్టు ఇచ్చారా ? అని ప్రశ్నించారు. ఏడాదిగా నీ అవినీతిని తట్టుకోలేకనే సూరా టీడీపీలోకి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్యాణ్, నాయకులు హరికృష్ణ, చెముకుల చైతన్య, పోలిసెట్టి నరసయ్య, గుబ్బా సురేష్, మయూరి ప్రభాకర్, ఐ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


11వ వార్డులో పర్యటిస్తున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

సాగు చేసుకుంటున్న వారికి హక్కు కల్పించాలి

● భూపోరాట సమితి నాయకుల డిమాండ్

తోటపల్లి గూడూరు : పాపిరెడ్డిపాలెంలో ఉన్న భూమిని పాత లబ్ధిదారులను సంప్రదించకుండా పంచే హక్కు ఎవరిచ్చారని సీపీఎం నాయకులను మండల భూ పోరాట సమితి అధ్యక్షుడు తలారి ఏడుకొండలు ప్రశ్నించారు. మండలంలోని పాపిరెడ్డిపాలెంలోని సర్వే నెంబరు 496, 497, 498 భూముల వద్ద ఆయన శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2004 నుంచి సాగు చేసుకుంటున్న 24 మందికి హక్కు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పాత భూపోరాట కమిటీ సభ్యులు దామవరపు బాబు, బుట్టి నరసింహ, బద్వేలు మల్లికార్జున, పరుచూరి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

రేపు చాముండేశ్వరి దేవికి మహాకుంభాభిషేకం

కోవూరు: స్థానిక మాచర్లవారి వీధిలోని రామలింగ చాముండేశ్వరిదేవికి ఆదివారం మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భువనగిరి మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధి పద్మావతి కల్యాణ మండపంలో జరిగే సమావేశంలో దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులందరూ పాల్గొనాలని కోరారు.

రైతులకు సాగునీరు అందిస్తే రాజకీయం చేశారు

● సస్పెన్షన్‌కు గురైన గోవర్ధన్‌రెడ్డికి మద్దతుగా రైతులు

విడవలూరు, ఫిబ్రవరి 16 : రాజకీయాలకు అతీతంగా చివరి ఆయకట్టు వరకు సాగునీరును అందించిన వైసీపీ మాజీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డిపై రాజకీయాలు చేయడం సరికాదని, రామతీర్థం, దండిగుంట రైతులు తెలిపారు. వరిణి గ్రామంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. వరిణి చెరువు కింద సుమారు 8వేల ఎకరాలు సాగులో ఉందన్నారు. రామతీర్థం, దండిగుంట, వరిణి గ్రామాల్లో వేసిన వరిపైరు సాగునీరు లేక ఎండిపోతున్నాయని వైసీపీ నాయకులు, ఇరిగేషన్ అధికారులకు తెలుపుకున్నారన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న బెజవాడ గోవర్ధన్‌రెడ్డి పంట పొలాలను పరిశీలించి కాలువగట్లపై తిరిగి ఇరిగేషన్ అధికారులతో చర్చలు జరిపి సాగు నీటిని అందజేశారన్నారు. అయితే గోవర్ధన్‌రెడ్డి రైతులను ప్రలోభపెట్టి టీడీపీలోకి ఆహ్వానిస్తున్నట్లు ఆయనపై కొందరు వ్యక్తులు విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తాతా రమేష్, ఉప్పాల వెంకటరమణయ్య, మానా నరేంద్ర, నాసిన రమణయ్య, నాటారు విజయ్‌కుమార్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామతీర్థం, దండిగుంట రైతులు

వృద్ధుడి దారుణ హత్య

● సాల్మానుపురంలో కలకలం

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి 16: మండలంలోని సాల్మానుపురంలో ఓవర్ హెడ్ ట్యాంకు వీధిలో ఓ వృద్ధుడు దారుణ హత్యకు గురైన ఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. పోలీసులు కథనం మేరకు.. సాల్మానుపురానికి చెందిన పల్లి నారాయణరెడ్డి(75) భార్య కొన్నేళ్ల క్రితం మృతి చెందింది. కుమారుడు నెల్లూరులోని ఓ రైస్‌మిల్లులో పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. ఓ కుమార్తె సాల్మానుపురంలోనే మరో వీధిలో, మరో కుమార్తె సంగం మండలం పడమటిపాళెంలో ఉంటుండడంతో ఒక్కడే ఒంటరిగా నివసిస్తున్నాడు. ఈయన వడ్డీ వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో దారుణ హత్యకు గురయ్యాడు. అయితే బుచ్చి జొన్నవాడ సెంటర్‌లో కూల్‌డ్రింక్ షాపు నిర్వహిస్తున్న రాజస్థాన్‌కు చెందిన పింటూ అనే వ్యక్తికి నారాయణరెడ్డి రూ.45 వేలు వడ్డీకి ఇచ్చి ఉన్నట్లు మృతుడి కుమారుడు, కుమార్తె తెలిసి ఉండడం, దీనికి తోడు గురువారం రాత్రి మృతుడి సెల్‌ఫోన్‌కు పింటూ ఫోన్ నుంచి కాల్ వచ్చివుండడాన్ని వారు గుర్తించారు. అతనిపై అనుమానంతో నిలదీశారు. ఈ క్రమంలో పింటూ చేతి వేళ్లకు కత్తిగాట్లు ఉండడాన్ని గమనించారు. ఈ మేరకు అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసు లు పింటూను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. నారాయణ రెడ్డి దారుణ హత్య స్థానికులను ఆందోళన కలిగిస్తోంది.


హత్యకు గురైన పల్లి నారాయణరెడ్డి

బంద్‌కు మద్దతుగా జొన్నవాడ సర్కిల్లో సీపీఎం ఆందోళన

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16 : 'దేశానికి అన్నం పెట్టే రైతంటే లెక్కలేదా...? ఇదేనా రామ రాజ్యమంటే...?' అంటూ సీపీఎం నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. భారత్ బంద్‌లో భాగంగా మండలంలోని జొన్నవాడ సర్కిల్ వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. నాయకులు తిరుపాలు, జనార్దన్ మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు డిజిటల్ మీటర్ల ఏర్పాటును ఖండిస్తున్నామన్నారు. రైతుల స్వాధీనంలో ఉన్న అన్ని రకాల భూములకు హక్కులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అట్ల అనిల్, అనంతయ్య, వెంకయ్య, నాగరాజు పాల్గొన్నారు.

బడుగు వికాసం పేరుతో దగా : బీజేపీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 16: వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం పేరుతో ఎస్సీలను జగన్‌మోహన్‌రెడ్డి దగ్గా చేస్తున్నారని జగన్ డీఎన్‌ఏలోనే మోసం ఉందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్ విమర్శించారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎస్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ వంటి 25 రకాల సంక్షేమ అభివృద్ధి పథకాలను రద్దు చేసి ఎస్సీల ఆర్థిక అవకాశాలను దెబ్బతీసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ ఇచ్చిన హామీ మేరకు 45 శాతం సబ్సిడీ ప్రాతిపదికన నిధులను మంజూరు చేయని పక్షంలో ఈ నెల 20వ తేదీ జిల్లా పరిశ్రమల కేంద్రం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు పరుసు మధు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు పోట్లూరు శ్రీనివాసులు, పంది మస్తానయ్య పాల్గొన్నారు.

రైతులకు 9 గంటల కరెంట్ ఇవ్వండి

● విద్యుత్ ఎస్ఈకి గిరిధర్‌రెడ్డి వినతి

నెల్లూరు, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు పగటి పూట 9 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం విద్యుత్ భవన్‌లో ఆ శాఖ ఎస్ఈ విజయన్‌కు వినతిపత్రం అందించారు. వ్యవసాయానికి 7 గంటలు మాత్రమే ఇస్తున్నారని, అది కూడా ఒక్కసారిగా ఇవ్వడం లేదని, పలు దఫాలుగా ఇస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 15 వేల ఎకరాల వరి పంట పొట్టదశలో ఉందని, దానిని కాపాడుకోవాలంటే తొమ్మిది గంటలు విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే అన్ని రాజకీయ పార్టీలు, రైతులతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పముజుల ప్రదీప్, ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మలినేని వెంకయ్యనాయుడు, సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, మలినేని వేణునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి రాజీనామా చేసిన అశోక్

నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ నాయకుడు, మాలమహానాడు నగర అధ్యక్షుడు కమతం అశోక్ వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. నెల్లూరులోని అంబేడ్కర్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు వెల్లడించారు. అశోక్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు.

19వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం

రూరల్ నియోజకవర్గంలోని 19వ డివిజన్ రామలింగాపురం, శ్రీహరి నగర్, బ్యాంకు కాలనీల్లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. సీఎంగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.

రాజధాని ఫైల్స్‌తో వైసీపీలో వణుకు

రాజధాని ఫైల్స్ సినిమాతో అధికార వైసీపీలో వణుకు మొదలైందని టీడీపీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్ అన్నారు. శుక్రవారం ఆయన రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం కోసం తీసిన సినిమాను సీఎం జగన్మోహన్‌రెడ్డి అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

మార్కెట్‌లోకి కొత్త బజాజ్ బైక్ విడుదల

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 16 : నగరంలోని ఎంజీ బ్రదర్స్ ఆటోమొబైల్స్ ప్రైవేటు లిమిటెడ్ షోరూమ్‌లో శుక్రవారం కొత్త పల్సర్ ఎన్150 టీడీ బైక్ మార్కెట్‌లోకి విడుదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాలమురళీకృష్ణ హాజరయ్యారు. నూతన వాహనంలో ఫుల్లీ డిజిటల్ కన్సూల్ డిస్‌ప్లే, బ్లూటూత్ కనెక్టివిటీ, గేర్ ఇండికేటర్, ప్రొజెక్టర్, హెడ్‌ల్యాంప్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంజీ బ్రదర్స్ సేల్స్ డీజీఎం శరవణ, మేనేజర్ ప్రదీప్, మోసెస్ పాల్గొన్నారు.


కొత్తబైక్‌ను విడుదల చేస్తున్న ఎంవీఐ బాలమురళీకృష్ణ

18 ఏళ్లు దాటిన మహిళలకు రూ.1,500 ఇస్తాం

● మాజీ మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు(ఆంధ్రజ్యోతి), ఫిబ్రవరి 16: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళలను ఆర్థికంగా బలోపే తం చేసేందుకు 18 ఏళ్లు నిండిన, అర్హత కలిగిన వారందరికీ నెలకు రూ.1500 ఇస్తామని మాజీ మంత్రి, టీడీపీ సిటీ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి ఉడ్‌హౌస్ సంఘం ప్రాంతంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి నిరుపేద చిన్నారులకు మూడేసి జత ల దుస్తులు అందజేశారు. కాగా, నగర ప్రజలు పొంగూరు నారాయణ ఎమ్మెల్యేగా రావాలని కోరుకుంటున్నారని ఆయన సతీమణి రమాదేవి అన్నారు. శుక్రవారం 39వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగారు. నాయకులు అన్నంగి ప్రసాద్, సుజనా, గోపిక, హర్ష తదితరులు పాల్గొన్నారు.

నారాయణ గెలుపును ఎవరూ ఆపలేరు : కోటంరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 16: వచ్చే ఎన్నికల్లో నెల్లూరు నగరంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ గెలుపును ఎవరూ ఆపలేరని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. నగరంలోని 49వ డివిజన్‌లో శుక్రవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. కోటంరెడ్డి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నగరంలో నారాయణ గెలవడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కప్పిరి శ్రీనివాసులు, ఖాదర్‌బాషా, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న శ్రీనివాసులురెడ్డి

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16 : నెల్లూరు - ముత్తుకూరు రహదారిపై వడ్డిపాళెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృత్యువాతపడ్డాడు. రూరల్ పోలీసులు, స్థానికుల ద్వారా అందిన సమాచారం మేరకు... బొడ్డు బార్గవ్ (28) అనే యువకుడు తన సోదరుడితో కలిసి సెల్ ఫోన్ విక్రయ దుకాణం ఏర్పాటు చేశాడు. అతను ఓ వ్యక్తిని నారాయణ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఆర్కే రెసిడెన్సీ (ఓయో రూం)లో వదిలి రహదారి దాటుతుండగా ప్రమాదవశాత్తు మృత్యువాతపడ్డాడు. కానీ ముత్తుకూరులోని కృష్ణపట్నం పోర్టుకు వెళ్తే యాష్ (బూడిద) తరలించే లారీ ఢీకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార గృహంపై దాడి

నెల్లూరు రూరల్ పరిధిలోని పార్థసారథి నగర్ వద్ద వ్యభిచారం సాగిస్తున్న గృహంపై పోలీసులు దాడి చేశారు. ఓ మహిళతోపాటు నలుగురు విటులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

చికిత్స పొందుతూ ప్లంబర్ మృతి

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 16: ఆత్మహత్యకు యత్నించి వైద్యశాలలో చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు.. నగరంలోని సంజయ్ గాంధీనగర్‌కు చెందిన టీ అనిల్(29) ప్లంబింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతను వ్యసనాలకు బానిసవడంతో అనారోగ్యానికి గురయ్యాడు. ఇటీవల తీవ్ర కడుపునొప్పి, వాంతులు కావడంతో చికిత్స నిమిత్తం జీజీహెచ్‌లో చేరాడు. ఆరోగ్యం కుదుటపడకపోవడం, వివాహం కాలేదన్న మనస్థాపంతో ఈ నెల 14వ తేదీన ఆస్పత్రిలోని బాత్‌రూమ్‌లో గడ్డిమందు తాగాడు. ఈ క్రమంలో ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు గురువారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని శుక్రవారం మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వలంటీరు ఉద్యోగంతో యువత జీవితం నాశనం : రాఘవేంద్ర

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 16 : ఉన్నత చదువులు చదివిన యువతకు ముఖ్యమంత్రి జగన్ వలంటీర్ ఉద్యోగాలిచ్చి మెరుగైన కార్పొరేట్ ఉద్యోగాలను దూరం చేసి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర విమర్శించారు. నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఏపీ యువత ప్రపంచంతో పోటీపడి ఉద్యోగాలు పొందేవారని, ఐదేళ్లుగా జగన్ పాలనలో ఉద్యోగాలు, ఉపాధి లేక అల్లాడుతున్నారన్నారు. యువత జీవితాలను నాశనం చేస్తున్న జగన్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

19 నుంచి న్యాయవాదులు విధులకు..

నెల్లూరు (లీగల్), ఫిబ్రవరి 16 : ఈ నెల 19వ తేదీ నుంచి న్యాయవాదులు కోర్టు విధులకు హాజరుకావాలని నెల్లూరు బార్ అసోసియేషన్ తీర్మానించింది. శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్-2022కి వ్యతిరేకంగా రెండు నెలలుగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ప్రజల అవసరాల దృష్ట్యా కోర్టు విధులకు హాజరు కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ ఉమామహేశ్వర్ రెడ్డి, యం సుందరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ జరిగింది. తాత్కాలికంగా ఉద్యమాన్ని ఆపి కోర్టు విధులకు హాజరుకావాలని బార్ అసోసియేషన్ తీర్మానించింది.

కొత్త భవనంలోకి జిల్లా కోర్టులు...

జిల్లా ప్రధాన న్యాయాధికారి కోర్టుతోపాటు పలు జిల్లా కోర్టులు ఈనెల 19వ తారీఖు నుంచి ఇటీవల కొత్తగా ప్రారంభించిన భవనంలో పనిచేయనున్నాయి. ప్రసుత్తం ఉన్న పాత భవనంలోకి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న పలు కోర్టులు మార్చబడ్డాయి.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 16 : సీఎం సహాయ నిధి చెక్కులను దరఖాస్తుదారులకు ఎంపీ, వైసీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసంలో పంపిణీ చేశారు 57 మందికి రూ.57.59 లక్షలకు చెక్కులు అందచేశారు.


సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : ఎస్పీ

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 16: పోలీసు సిబ్బంది సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ డాక్టర్ కే తిరుమలేశ్వరరెడ్డి సూచించారు. పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించారు. పలువురు సిబ్బంది వారి సమస్యలను ఎస్పీకి నివేదించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, అనధికారికంగా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

డీవార్మింగ్ మందుల పంపిణీ

నెల్లూరు (వైద్యం): జాతీయ నులిపురుగుల నివారణలో భాగంగా చాకలివీధి ఆరోగ్య కేంద్రంలో పీఎన్ఎం ఉన్నత పాఠశాల, మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులతో మాత్రలు మింగించారు. డాక్టర్ సుధీర్, డాక్టర్ గీతాంజలి, కమ్యూనిటీ ఆర్గనైజర్ తిరుపతయ్య, ఉమర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5



తిరుపతి
జిల్లా వార్తలు
శనివారం 17 ఫిబ్రవరి 2024



కనులపండువగా రథసప్తమి వేడుకలు

కిటకిటలాడిన తిరుమల మాడవీధులు







సప్త వాహన సౌందర్యం

తిరుమల, ఆంధ్రజ్యోతి

మలయప్ప స్వామి సప్త వాహనసేవల ఊరేగింపులతో తిరుమల గిరులు పులకించిపోయాయి. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణలు, కర్పూర హారతులు, భజన బృందాల ప్రదర్శనలతో మాడవీధులు మార్మోగాయి. శుక్రవారం ఉదయం 5.30గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగిన వాహనసేవలను అశేష సంఖ్యలో భక్తులు దర్శించి తరించారు.ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా 24గంటల పాటు గ్యాలరీల్లోనే ఉండి శ్రీనివాసుడి దర్శన భాగ్యంతో ఆనందపరవశులయ్యారు. సూర్యప్రభ వాహనసేవ సందర్భంగా శ్రీవేంకటేశ్వర బాలమందిరం విద్యార్థులు ఆలపించిన 'ఆదిత్యహృదయం', 'సూర్యాష్టకం' సంస్కృత శ్లోకాలు భక్తుల మనసుదోచాయి.వాహనసేవల్లో హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాదాపు 900మంది కళాకారులు పాల్గొన్నారు. కోలాటం, లెజిమ్స్, దీపనృత్యం, కేరళ-ఓనం నృత్యం, జానపద నృత్యం, గోపికా నృత్యం, హారతి నృత్యం, అన్నమయ్య విన్నపాల నృత్యం, రాజస్థాన్-దాండియా నృత్యం, పుదుచ్చేరి-కరగాట్టం ,మోహినీ అట్టం, తెలంగాణ-గర్బ నృత్యం, బిందెల నృత్యం, కూచిపూడి నృనత్యం, మహారాష్ట్ర లావణి నృత్యం, అసోం-భుయ నృత్యం, బెంగాలీ నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించారు.




మాడవీధులను వీడని భక్తులు

రథసప్తమి వేడుకలను తిలకించడానికి గురువారం సాయంత్రం నుంచే భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడం మొదలుపెట్టారు.సాధారణంగా సూర్యప్రభ వాహనం నుంచి చక్రస్నానం వరకు భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. తర్వాత నెమ్మదిగా తగ్గుతుంది. అయితే ఈసారి మాత్రం భక్తులు ఎక్కడి వారు అక్కడే కూర్చుండిపోయారు. రాత్రి 9 గంటల వరకు గ్యాలరీల్లోనే ఉండి వాహనసేవలన్నీ వీక్షించారు.అయితే ఎక్కడి నుంచి గ్యాలరీల్లోకి ప్రవేశించాలనే సమాచారం తెలియక చాలామంది ఇబ్బంది పడ్డారు. భక్తులతో కొన్ని చోట్ల భద్రతా సిబ్బంది దురుసుగా ప్రవర్తించడం, రాంభగీచ వద్ద తీవ్రస్థాయిలో నెట్టడం విమర్శలకు దారితీసింది.



షార్‌లో సందడి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16: నేటి ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహ ప్రయోగంతో శ్రీహరికోటలోని షార్‌లో సందడి వాతావరణం నెలకొంది.శనివారం సాయంత్రం 5.35 గంటలకు జరిగే జీఎస్‌ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభమైంది.ఈ నేపథ్యంలో షార్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు.శ్రీహరికోట చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు, సముద్ర మార్గాన కోస్టల్ గార్డ్స్, మెరైన్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ బలగాలతో జల్లెడపట్టి గాలిస్తున్నారు. షార్‌కు వెళ్లే మొదటి గేటులో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపుతున్నారు. ఇప్పటికే షార్‌కు ఇస్రో సెంటర్ల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు చేరుకోవడంతో సందడి నెలకొంది. ఈ ఏడాది జనవరి ఒకటిన పీఎస్ఎల్వీ-సీ 58 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. ఇదే ఉత్సాహంతో జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్‌ను ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు రెడీ అయ్యారు.షార్ నుంచి చేపట్టే ప్రయోగాల్లో ఇది 92వది కాగా జీఎస్ఎల్వీ-మార్క్2 ప్రయోగాల్లో 16వ ప్రయోగం కావడం విశేషం.


జీఎస్‌ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్

సత్యవేడు టికెట్ ప్లీజ్

వైసీపీ అభ్యర్థి ఎదురుగానే కోరిన మాజీ జడ్పీటీసీ డేవిడ్


మిథున్ రెడ్డిని కలిసిన డేవిడ్.ఫొటోలో రాజేష్ తదితరులు

సత్యవేడు/కేవీబీపురం, ఫిబ్రవరి 16 : సత్యవేడు వైసీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్‌కు కేవీబీపురం మాజీ జడ్పీటీసీ డేవిడ్ షాక్ ఇచ్చారు. ఎంపీ మిథున్ రెడ్డి సమక్షంలో రాజేష్ ఎదురుగానే స్థానికుడైన తనకు సత్యవేడు టికెట్ ఇవ్వాలని అభ్యర్థించడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. వైసీపీ సీనియర్ లీడర్, కేవీబీపురం మాజీ జడ్పీటీసీ డేవిడ్ సత్యవేడు వైసీపీ టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.ఈ నేపథ్యంలో తన మద్దతుదారులను వెంటబెట్టుకుని, శుక్రవారం తిరుపతిలో ఎంపీ మిథున్ రెడ్డిని ఇంటి వద్ద కలిశారు. తనకు సత్యవేడు టికెట్ కేటాయించాలని కోరారు. తాను స్థానికుడని, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో బంధువర్గం ఉందని, తొలినుంచీ పెద్దిరెడ్డి అనుచరుడిగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నానని చెప్పుకొచ్చారు.అయితే సత్యవేడు అభ్యర్థిగా రాజేష్ పేరును అధిష్ఠానం ఇప్పటికే ప్రకటించిందని, ఆయన గెలుపుకోసం అందరూ పనిచేయండని, పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని డేవిడ్‌కు మిథున్ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ సన్నివేశమంతా సత్యవేడు వైసీపీ అభ్యర్థి రాజేష్ ముందర చోటు చేసుకోవడం విశేషం. అభ్యర్థి పేరు ప్రకటించాక కూడా టికెట్ ఇవ్వాలంటూ స్థానిక నాయకులు పట్టుబడుతుండడం.... అభ్యర్థి ముందరే టికెట్ కోరడం చర్చనీయాంశమైంది.ఈ పరిణామాలు సత్యవేడు వైసీపీలో చోటుచేసుకుంటున్న రాజకీయ సమీకరణలకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

సిద్ధం సభకు బస్సులు పంపండి

విద్యాసంస్థలపై రవాణాశాఖ ఒత్తిళ్లు



తిరుపతి(విద్య), ఫిబ్రవరి 16 : అనంతపురంలో ఆదివారం జరిగే వైసీపీ సిద్ధం సభకు జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను పంపాలని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. సగం బస్సులను తప్పనిసరిగా పంపాలంటూ ఇప్పటికే మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఉదయం మీ ఫోన్లకు అందే సమాచారం మేరకు ఆయా పాయింట్లకు బస్సులను తీసుకురావాలని సూచించారు. దీంతో పిల్లలకు శుక్రవారం రవాణా సౌకర్యం కల్పించలేమని, తల్లిదండ్రులే స్కూల్‌కు తీసుకురావాలని పాఠశాలల యాజమాన్యాలు సమాచారం అందించాయి. బస్సులను అనంతపురం జిల్లాలోని గ్రామాలకు తీసుకెళ్లి ప్రజలను సభ వద్దకి తరలించే వరకు బాధ్యత వహించాలని చెబుతుండడంతో విద్యాసంస్థల యాజమాన్యాలకు దిక్కుతోచడం లేదు.జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన దాదాపు 500 బస్సులను అనంతపురానికి తీసుకెళ్లేలా అధికార పార్టీ నేతలు ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.

జూ పార్కులో లయన్ ఎన్‌క్లోజర్ మూసివేత

తిరుపతి అర్బన్, ఫిబ్రవరి 16: తిరుపతిలోని ఎస్వీ జూపార్కులో గురువారం లయన్ ఎన్‌క్లోజర్ దూకి సింహం బారిన పడి రాజస్థాన్‌వాసి ప్రహ్లాద్ గుర్జార్ మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం కూడా ఎన్‌క్లోజర్‌ను మూసివేశారు. పోలీసుల దర్యాప్తు అనంతరం ఎన్‌క్లోజర్‌ను తెరవనున్నట్లు క్యూరేటర్ సెల్వం తెలిపారు.ఎన్‌క్లోజర్ల వద్ద అదనపు గేట్లు ఏర్పాటు చేసి ఫెన్సింగ్‌ను కూడా రెండడుగులు పెంచుతామన్నారు.సందర్శనీయ ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.వైల్డ్ అనిమల్స్ ఉన్న చోట్ల నిరంతరం పహారా ఏర్పాటు చేసేందుకు అదనపు సిబ్బంది కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు.

జనసైనికులతో గూడూరు ఎమ్మెల్యే భేటీ



సత్యవేడు, ఫిబ్రవరి16: గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని వరదయ్యపాళెంలో శుక్రవారం రాత్రి జనసైనికులతో సమావేశమయ్యారు.యాదవ నాయకుడు జానకీరామ్ నివాస గృహానికి ఆయన వచ్చిన విషయాన్ని తెలుసుకున్న జనసేన కార్యకర్తలు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో రెడ్ల ఆధిపత్యం, నియంత పోకడలు భరించలేకపోయినట్లు తెలిపారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఓ ప్రధాన సామాజిక వర్గం తనపై నిందారోపణలు వేసి టికెట్ రాకుండా అడ్డుకుందని ఆరోపించారు. తనకు సీఎం జగన్ నామినేటెడ్ పదవి ఇస్తానన్నా వద్దని బయటకొచ్చేశానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన టికెట్ ఇస్తే తిరుపతి ఎంపీగా పోటీ చేస్తానన్నారు.టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని,గతంలో ఎంపీగా తాను చేసిన సేవలను గుర్తుంచుకుని అండగా నిలవాలని వారిని కోరారు.

ఎస్వీ పాలిటెక్నిక్‌లో ఐదు కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు

తిరుపతి(విద్య),ఫిబ్రవరి 16 : తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఐదు కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) గుర్తింపు లభించింది. కళాశాలలో ఆఫర్ చేస్తున్న 8బ్రాంచ్‌లకుగాను ఐదు కోర్సుల(ఈఈఈ, ఈసీఈ, కంప్యూటర్స్, మెకానికల్, బయోమెడికల్ ఇంజినీరింగ్)కు ఎన్‌బీఏ గుర్తింపు ఇచ్చింది. గత ఏడాది డిసెంబరులో పాలిటెక్నిక్‌ను సందర్శించిన ఎన్‌బీఏ ఎక్స్‌పర్ట్ టీమ్ ఇక్కడి తరగతి గదులను, ఫ్యాకల్టీని, ఆఫర్ చేస్తున్న ప్రోగ్రామ్స్‌ను, ల్యాబులను పరిశీలించి ఐదు బ్రాంచ్‌లకు గుర్తింపు ఇచ్చారని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి తెలిపారు.2023-24 విద్యాసంవత్సరం నుంచి 2026 జూన్30వరకు ఈ గుర్తింపు ఉంటుందని, తద్వారా పాలిటెక్నిక్‌కు అదనపు నిధులు మంజూరవుతాయని తెలిపారు.ఎన్‌బీఏ గుర్తింపు లభించిన సందర్భంగా ప్రిన్సిపాల్ నేతృత్వంలో అధ్యాపకులు, ఏవో తదితరులు సాంకేతిక విద్య కమిషనర్ సి.నాగరాణిని కలసి అభినందనలు అందుకున్నారు. ఎన్‌బీఏ కమిటీకి పాలిటెక్నిక్ జనరల్ విభాగం హెడ్ డాక్టర్ ఎస్వీ గౌరీశంకర్ కో ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.


కమిషనర్ నాగరాణితో ఎస్వీ పాలిటెక్నిక్ బృందం

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

10 కిలోల గంజాయి స్వాధీనం


గంజాయి, నిందితులతో ఎస్ఈబీ అధికారులు

గూడూరు, ఫిబ్రవరి 16: పది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్ఈబీ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. చిల్లకూరు మండలం బూదనం టోల్‌ప్లాజా సమీపంలో వాహనాలను తనిఖీ చేసేందుకు ఎస్ఈబీ సిబ్బంది వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై బ్యాగులతో అనుమానాస్పదంగా ఉండడంతో వారిని తనిఖీ చేశారు. బ్యాగుల్లో 10 కేజీ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరూ తమిళనాడు రాష్ట్రం తిరవళ్లూరు ప్రాంతానికి చెందిన సంజయ్‌కుమార్, ముళైకారైపట్టి ప్రాంతానికి చెందిన ఆకాష్ అని తెలిపింది. వీరు అనకాపల్లి జిల్లాలో గంజాయి కొనుగోలు చేసి చెన్నైకు తరలించి విక్రయిస్తుంటారని విచారణలో తేలింది. ఈ తనిఖీల్లో ఎస్ఐ మోసెస్, సిబ్బంది కిరణ్‌సింగ్, రమేష్, ప్రసాద్, కృష్ణయ్య, గౌస్‌బాషా, ఆనంద్‌బాబు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి
భర్తే చంపేశాడంటూ బంధువుల ఫిర్యాదు


శైలజ మృతదేహం

కోట, ఫిబ్రవరి 16: అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన ఘటన కోట మండలం విద్యానగర్‌లో జరిగింది. మండల పరిధిలోని వెంకన్నపాళెం గ్రామానికి చెందిన సూళ్లూరు మహేష్, శైలజ(30) విద్యానగర్‌లోని ఓ రైతుకు చెందిన పొలాన్ని లీజుకు తీసుకొని కూరగాయలు సాగుచేస్తున్నారు. భార్య, భర్తలు ఇద్దరూ గురువారం సాయంత్రం వరకు కూరగాయల తోటలో పనులు చేసుకుంటూ ఉన్నారు. ఆ తరువాత ఏమైందో గానీ తన భార్య కన్పించడం లేదని భర్త మహేష్ వెంకన్నపాళెం, తిన్నెలపూడి గ్రామాల్లో చెప్పడంతో స్థానికులు తెల్లవారుజాము వరకు గాలించినా శైలజ జాడ దొరకలేదు. చివరగా నేలబావి గట్టుమీద శైలజ తలకు చుట్టుకొని ఉన్న టవలు కన్పించడంతో గ్రామస్తులు బావిలో దూకి పరిశీలించగా మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని బయటకుతీసి వెంకన్నపాళెం గ్రామానికి తీసుకువచ్చారు. కాగా, భర్త మహేష్ తమ బిడ్డను చంపేసి, బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరిస్తున్నాడని శైజల బంధువులు ఎస్ఐ నాగబాబుకు ఫిర్యాదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగన్ కోసం వలంటీర్లు పనిచేయాలి: కిలివేటి


వలంటీర్లనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి

ఓజిలి, ఫిబ్రవరి 16: ఇప్పటి వరకు పింఛన్లు అందించారు... పార్టీ ఆదేశించిన కార్యక్రమాలన్నింటిలో పరోక్షంగా పాల్గొని అన్నీ చేశారు... మీకు నిర్ధేశించిన ప్రాంతంలో వైసీపీ నాయకులకంటే మీరే ప్రజలనుంచి గౌరవం అందుకున్నారు... మీకు ఇస్తున్న జీతం(గౌరవవేతనం) కొంచమే... అయినా మీకు ఈ పనులతో ఆత్మసంతృప్తి కలిగివుంటుంది... ఇకనుంచి మీరు జగనన్న కోసం పనిచేయాలి... జగనన్న గెలుపుమీదనే పెట్టాలి... జగనన్న గెలవకపోతే మీ ఉద్యోగాలు ఊడతాయి... అంటూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వలంటీర్లకు హితబోధ చేశారు. ఓజిలి మండల కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో వలంటీర్ల అభినందన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి జరగదని, పథకాలన్నీ ఆగిపోతాయని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని వలంటీర్లకు సూచించారు. అనంతరం వలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కిలివేటి అందజేశారు. కాగా, సగం మంది వలంటీర్లు కూడా కార్యక్రమంలో పాల్గొనకపోవడాన్ని ఆరిమేనిపాడు ఎంపీటీసీ సభ్యుడు రఘురామరాజు సభావేదిక నుంచే ప్రస్తావించడం గమనార్హం.

నాయుడుపేట: పట్టణంలోని కేకే కల్యాణ సదన్‌లో వలంటీర్లకు పురస్కారాలు ప్రదానం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 221మంది వలంటీర్లు ఉండగా ఐదుగురికి సేవారత్న, 197 మందికి సేవామిత్ర, మండల పరిధిలో ఐదుగురికి సేవారత్న, 192 మందికి సేవామిత్ర పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్‌రాజ్‌కుమార్, కటకం జయరామ్, చదలవాడ కుమార్, కిషోర్‌యాదవ్, చెంచయ్య, కరుణాకర్‌రెడ్డి, రత్నశ్రీ, కౌన్సిలర్లు దారా రవి, షబ్బీర్, సాధు శాంతి తదితరులు పాల్గొన్నారు.

టికెట్ల కేటాయింపులో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

వెంకటగిరి, జనవరి 16: టికెట్ల కేటాయింపులో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ నాయకుడు సంపత్ రాజు అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 70 శాతంగా ఉన్న బీసీలు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర, జనార్దన్, చల్లా పృధ్వి పాల్గొన్నారు.

ఇద్దరు బైండోవర్

కోట, ఫిబ్రవరి 16: బెల్టు దుకాణాలు నడుపుతున్న ఇద్దరిని ఎస్ఈబీ అధికారులు రెవెన్యూ కార్యాలయంలో బైండోవర్ చేశారు. వీరారెడ్డిసత్రం, తిన్నెలపూడి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యం బెల్టు దుకాణాలు నడుపుతుండడంతో కేసులు నమోదు చేసి డిప్యూటీ తహసీల్దారు మల్లికార్జున్‌రావు బైండోవర్ చేశారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు

బాలాయపల్లి, ఫిబ్రవరి 16: తొట్టంబేడు మండలంలోని కాసరం పంచాయతీ కొండరాజుపల్లికి చెందిన దీపిక గూడూరు పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో డిగ్రీ చదువుతుంది. కళాశాలకు వెళ్లేందుకు రెండ్రోజుల క్రితం బాలాయపల్లి మండలంలోని మేల్పూరు వద్ద బస్సు ఎక్కింది. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో విద్యార్థిని తండ్రి మురళీ నాయుడు కళాశాలలో విచారించారు. కళాశాలకు కూడా రాలేదని తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహబూబ్ సుభానీ తెలిపారు.

డిగ్రీ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16: సూళ్లూరుపేటలోని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ దక్కిందని ప్రిన్సిపాల్ ఎస్ఎల్‌బి శంకర్ శర్మ తెలిపారు. కళాశాలలో అదనపు కోర్సులు, బోధనా పద్ధతులు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన నాక్ బృందం ఏ గ్రేడ్ ప్రకటించిందని పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ రాజా, వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి పాల్గొన్నారు.

కౌమారదశపై అవగాహన

కోట, ఫిబ్రవరి 16: కోటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు కౌమార దశపై ఐసీడీఎస్ అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. సీడీపీవో మునికుమారి, సూపర్‌వైజర్లు కృష్ణమ్మ, అంగన్వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మళ్లీ తెరపైకి.. టైగర్ రొయ్య

- క్రమంగా పెరుగుతున్న ధరలు
- ఆక్వా రైతుల్లో చిగురిస్తున్న ఆశలు


కోట మండలం గోవిందపల్లిలో సాగులో ఉన్న టైగర్ రొయ్యలు

కోట, ఫిబ్రవరి 16: సముద్రతీర ప్రాంత మండలాలైన కోట, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరుల్లోని రైతులకు రెండున్నర దశాబ్దాల క్రితం టైగర్ రొయ్యలు పరిచయమయ్యాయి. సన్నకారు రైతులు సైతం కోట్లకు పడలెత్తేలా చేశాయి. ఆ తర్వాత వెనామీ రొయ్యల సునామీలో టైగర్ సాగును పూర్తిగా మరచిపోయారు. ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాన్‌తో లక్షల రూపాయల విలువచేసే రొయ్యలు కళ్లముందే సముద్రం పాలయ్యాయి. ఈ కష్టం నుంచి ఆక్వా రైతులు ఇంకా తేరుకోలేదు. ఈ పరిస్థితుల్లో కొంతమంది రైతులు నాలుగు సముద్ర తీర మండలాల్లో కేవలం రెండువేల ఎకరాల్లోపే సాగు చేశారు. ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా ఉండటంతో మిగిలినవారూ ఈ సాగుపై మక్కువ చూపుతున్నారు.


కాటా వేస్తున్న వెనామీ రొయ్యలు

ధరలిలా..

టైగర్ రొయ్య 20 కౌంట్ గతంలో రూ.410 ఉండగా, ప్రస్తుతం రూ.510 చేరింది. 30 కౌంట్ రూ.360 నుంచి రూ.400కి, 40 కౌంట్ రూ.295 నుంచి రూ.300 వరకు పెరిగింది. నాలుగురోజుల నుంచి ధరలు పెరుగుతుండటంతో మిగిలినవారూ టైగర్ సాగుపై దృష్టి పెడుతున్నారు.

పడిపోతున్న 'వెనామీ' ధరలు

తైవాన్, ఇండోనేషియా, అమెరికా, యూరప్ దేశాల్లో వెనామి రొయ్యలకు డిమాండ్ పడిపోయిందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వీటి ధరలు పడిపోతున్నాయి. 30 కౌంట్ ఉన్న వెనామీ రొయ్యలు రూ.440, 40 కౌంట్ ఉన్నవి రూ.390, 50 కౌంట్ ఉన్నవి రూ.340, 60కౌంట్ ఉన్న రొయ్యలు రూ.300గా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


టైగర్ రొయ్యలు

మండల సమావేశానికి ప్రజాప్రతినిధుల డుమ్మా


ప్రజాప్రతినిధులు రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

చిల్లకూరు, ఫిబ్రవరి 16: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులందరూ డుమ్మా కొట్టారు. కోరం లేకపోవడంతో సమావేశం నిలిచిపోయింది. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణమూర్తిరావు ప్రజాప్రతినిధులందరికీ ముందు రోజే సమాచారం ఇచ్చారు. అలాగే అధికారులకు కూడా తెలియజేశారు. అయితే ఎంపీపీ, ఒక ఎంపీటీసీ, ఇద్దరు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలతో పాటు మిగిలిన ఎంపీటీసీలు, సర్పంచులు ఎవరూ సమావేశానికి రాలేదు. మధ్యాహ్నం ఒంటి గంట దాటినా ప్రజాప్రతినిధులు రాకపోవడంతో అధికారులు వారికి ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో అధికారులు వెళ్లిపోయారు. సమావేశానికి గైర్హాజరైన జడ్పీటీసీని వివరణ కోరగా సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తే సమస్యలను పరిష్కరించడంలేదని, అలాంటప్పుడు సమావేశాలకు వెళ్లినా ఉపయోగం ఉండదన్న ఉద్దేశ్యంతో తాను హాజరుకాలేదన్నారు. అలాగే పలువురు ఎంపీటీలతో మాట్లాడినా చెప్పిన సమస్యలు పరిష్కారం కావడంలేదని, అందుకే సమావేశానికి వెళ్లలేదని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండల సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరుకాకపోవడం అధికార పార్టీలో ఆచర్చనీయాంశం అయింది.

'రాజధాని ఫైల్స్'పై జగన్‌కు ఉలుకెందుకు: కురుగొండ్ల


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, ఫిబ్రవరి 16: 'రాజధాని ఫైల్స్' సినిమా విడుదలైతే జగన్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన తన నివాసంలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇటీవల యాత్ర-2 సినిమా విడుదలైతే సీఎం జగన్ ఉచితంగా టికెట్లు బుక్ చేసి మరీ జనానికి చూపించారని తెలిపారు. రాజధాని రైతుల కష్టాలను వివరిస్తూ తీసిన సినిమా విడుదలైతే ఆపించేయడం అన్యాయమన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందువల్లే ప్రతిదీ తనకు వ్యతిరేకంగా ఉంటుందని కంగారు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్‌ను ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఇక ఆల్తూరుపాడు రిజర్వాయరును ఎనిమిది నెలల్లో పూర్తి చేస్తామని సీఎం వెంకటగిరి సభలో చెప్పి వెళ్లారని, కానీ నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. ఆల్తూరుపాడు రిజర్వాయరు నిర్మాణం ఎందుకు మొదలు పెట్టలేదని సీఎంను అడిగే ధైర్యం రాంకుమార్ రెడ్డి లేదన్నారు. కార్యక్రమంలో వెంకటగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ పులలికోల్లు రాజేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీకే ప్రసాద్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి రెడ్డి, అవ్వారు సత్యం, గల్లా శ్రీనివాసులు నాయుడు, కాపా శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే అభివృద్ధి, సంక్షేమం: నెలవల


గ్రద్దగుంటలో కరపత్రాలు అందిస్తున్న నెలవల

ఓజిలి, ఫిబ్రవరి 16: రాష్ట్రాన్ని అభివృద్ధి బాటపట్టించడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలా కృషి చేసేది చంద్రబాబునాయుడు మాత్రమేని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఓజిలి మండలం గ్రద్దగుంట పంచాయతీ పరిధిలో శుక్రవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలను పంచిపెట్టి టీడీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ బాబు పాలన అభివృద్ధి, సంక్షేమానికి మార్కుగా నిలిస్తే, జగన్ అధికారంలోకి రావడంతోనే కూల్చివేతలకు తెరలేపారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని అటకెక్కించిన జగన్ తన సొంత ఆదాయం పెంచుకున్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు గుజ్జపూడి విజకుమార్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఎస్సీ నాయకులు కలపాటి పుల్లయ్య, నలమాక శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాను గాలికొదిలేసిన వైసీపీ: నెలవల

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 16: రాష్ట్రానికి ప్రత్యేక హోదాను వైసీపీ గాలికొదిలేసిందని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజధాని ఫైల్స్ సినిమాతో ముఖ్యమంత్రి జగన్‌కు వణుకు మొదలైందన్నారు. ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశంతోనే సినిమాను పోలీసులను పంపించి అడ్డుకోవడం దారుణమన్నారు. అమరావతిలో వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగాలను ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఎన్నటికి మరువరన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం నీచం


సమావేశంలో టీడీపీ నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 16: రైతులు పడుతున్న బాధలపై తీసిన రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం నీచమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 34వేల మంది రైతుల త్యాగాలను వివరిస్తూ రాజధాని ఫైల్స్ పేరిట సినిమా తీస్తే సీఎం జగన్ వెన్నులో వణుకుపుట్టిందన్నారు. అందువల్లనే సినిమాను అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, దుద్దా రాఘవరెడ్డి, బిల్లు చెంచురామయ్య, నరసింహులు, ఇశ్రాయిల్‌కుమార్, తిరుపాల్, చంద్రమౌళి, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి

కోట, ఫిబ్రవరి 16: గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎంపీడీవో శంకరయ్య ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

జీవో 106ను రద్దు చేయండి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16: డ్రైవర్లకు ఉరితాడుగా మారనున్న జీవో 106(1), 106(2)ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. వివిధ కార్మిక, రైతు, విద్యార్థి సంఘాలు, డ్రైవర్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ బస్టాండు వద్ద మానవహారం చేశారు. కార్మిక సంఘ నాయకులు సాంబశివయ్య, అల్లెయ్య, సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, మునెయ్య, సుధాకర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: పట్టణంలో వామపక్షాలు, కార్మికసంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. స్థానిక టవర్‌క్లాక్ కేంద్రం వద్ద నిరసన తెలిపి పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. బాలసుబ్రహ్మణ్యం, శివకుమార్, బీవీ రమణయ్య, సురేష్, ప్రసాద్, మణి, రమేష్, మెహబూబ్‌బాషా, ప్రభాకర్, కాలేషా, సీవీఆర్ కుమార్, శశికుమార్, చంద్రయ్య, శేఖరాచారి, మధు, కోటేశ్వరరావు, మురళి పాల్గొన్నారు.

వెంకటగిరి టౌన్: రైతుల కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీవీ రమణయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వడ్డిపల్లి చెంగయ్య ఆధ్వర్యంలో కార్మిక సంఘ నాయకులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జాన్, సీపీఎం నాయకులు బాలకృష్ణ, ఏఐటీయూసీ నేతలు పాల్గొన్నారు.

పెళ్లకూరు: పెళ్లకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ, అనుంధ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి శివకవి ముకుంద, కృష్ణమ్మ, సుకన్య, చంద్రకళ, విజయమ్మ, భారతి, సుగుణమ్మ, ప్రమీల, రత్నమ్మ పాల్గొన్నారు.

తడ: మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు శ్రీనివాసులు, మండల కన్వీనర్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల ధర్నా

గూడూరు, ఫిబ్రవరి 16: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక పోస్టాఫీసు వద్ద శుక్రవారం తపాలా ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్‌రాజు, గోవిందనాయక్, చంద్రశేఖర్, ఫైరోజ్, మాధవ, సుబ్బలక్ష్మి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

ప్రమాద రహితంగా బస్సులు నడపాలి

గూడూరు, ఫిబ్రవరి 16: ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తూ బస్సులను నడపాలని డీఎం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక డిపో వద్ద ప్రమాద రహిత డ్రైవర్లను అభినందించి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌టీఐ మస్తానయ్య, శ్రీనివాసులు, బాషా, ప్రవీణ్, గౌస్, పోలయ్య, బాబారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

గూడూరు, ఫిబ్రవరి 16: స్థానిక సంగం థియేటర్ సెంటర్ వద్ద శుక్రవారం హీరాబెన్ మాతాజీ గ్లోబల్ ట్రస్టు అధ్యక్షుడు కంకణాల పెంచలనాయుడు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.

స్కూల్ బస్సును ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
పలువురు విద్యార్థులకు గాయాలు


గాయపడిన విద్యార్థిని

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16: సూళ్లూరుపేట పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద శుక్రవారం పాఠశాల బస్సును ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా మరో నలుగురి స్వల్ప గాయాలయ్యాయి. సూళ్లూరుపేట నుంచి శ్రీసిటీలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సును ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు ఢీకొంది. పాఠశాల బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు ప్రణతి, విశిష్ట తీవ్రంగా గాయపడ్డారు. మరో నలుగురికి తేలికపాటి గాయాలయ్యాయి. క్షతగాత్రులను షార్ ఉద్యోగుల కాలనీలో ఉన్న సతీష్ ధావన్ మెమోరియల్ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం చెన్నైకి తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35మంది విద్యార్థులు ఉన్నారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో ఊపిరిపీల్చుకొన్నారు. ఎస్ఐ రహీంరెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. రవాణా శాఖ అధికారి అనిల్‌కుమార్ ప్రమాదానికి గురైన బస్సును పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు క్రమశిక్షణతో మెలగాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐజీ రాజకుమారి

వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 16: పోలీసులు క్రమశిక్షణతో మెలగాలని డీఐజీ రాజకుమారి అన్నారు. మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో రెండు రోజులుగా ఆమె తనిఖీలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం బెటాలియన్ పరిసర ప్రాంతాలు, స్టోర్, పాఠశాల, పెరేడ్ మైదానాన్ని పరిశీలించారు. అనంతరం డీఐజీ మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాల సైతం పణంగా పెట్టి పోరాడాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ప్రకాష్, అడిషనల్ కమాండెంట్ అరుణ్ బోస్, అసిస్టెంట్ కమాండెంట్ మనోహర్, ఆనంద్ కన్నా, రామకృష్ణ, చంద్రమౌళి, శేషమ్మ, కిరణ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం


కరపత్రాలను అందజేస్తున్న సంధ్యారాణి

గూడూరు, ఫిబ్రవరి 16: టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబునాయుడు ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా మహిళలకు పలు సంక్షేమ పథకాలను అమలు పరుస్తారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సతీమణి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం స్థానిక 8వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, గోను శివకుమార్, భారతి, సుబ్రహ్మణ్యం, మట్టం శ్రావణి, గుండాల లీలావతి, శ్రీదేవి, కల్పన, శైలజ, నరసింహులు, జనార్దనరెడ్డి, రమణయ్య, అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంతృప్త నేతలను కలిసిన నేదురుమల్లి


సింగంశెట్టి భాస్కర రావుతో మాట్లాడుతున్న రాంకుమార్ రెడ్డి

బాలాయపల్లి, ఫిబ్రవరి 16: మండలంలోని వైసీపీలో అసంతృప్త నేతలైన ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కరరావు, ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డిని పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి శుక్రవారం కలిశారు. ఏడాది కాలంగా వర్గ విభేదాలతో భాస్కరరావు, భాస్కర రెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సింగంశెట్టి భాస్కరరావు ఇంటికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై రాంకుమార్ రెడ్డి ఆరాతీశారు. అదేవిదంగా ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వైసీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహణపై ఇరువురితో చర్చించారు. కార్యక్రమంలో వైసీసీ మండల కన్వీనర్ వెందోటి కార్తీకొరెడ్డి, రాయి రమేష్ చౌదరి, పల్లంటి రాంబాబు, వెంకటరమణారెడ్డి, శ్రీరాములు, కిషోర్‌రెడ్డి, కాటూరు ప్రసాద్ రెడ్డి, గోపాల్ యాదవ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.